# అపొస్తలుల కార్యములు

మొదటి పాఠము

## అపొస్తలుల కార్యములు యొక్క నేపథ్యము

Manuscript

thirdmill

Biblical Education. For the World. For Free.

© 2012 థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

సర్వహక్కులు ప్రచురణకర్తలవే. ఈ ప్రచురణలోని ఏ భాగమైనను ఏ రూపములోనైనను లేదా ఏ సాధనము ద్వారానైనను ప్రచురణకర్తలైన, థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్, ఐఎన్సి, 316 లైవ్ ఓక్స్ బివిల్విడి, కాసిల్ బెర్రీ, ఫ్లోరిడా 32707, నుంచి వ్రాతమూలకమైన అనుమతి పొందకుండా పునఃసమీలలో క్లుప్తంగా ఉల్లేఖింపబడుట, వ్యాఖ్యానించుట, లేదా పాండిత్యము సంపాదించు ఉద్దేశం కొరకు మినహాయిస్తే, పునఃర్ముద్రింపబడకూడదు.

మరొక విధంగా సుచింపబడితే తప్ప ఇందులోని లేఖన ఉల్లేఖనములన్నియు తెలుగు OV వెర్షన్ నుండి తీసికొనబడినవి. కాపిరైట్ © ది బైబిల్ సొసైటీ అఫ్ ఇండియా.

## థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

1997లో స్థాపింపబడిన థర్డ్ మిలీనియం పరిచర్యలు ఒక లాభాపేక్షలేని క్రైస్తవ వ్యవస్థగా లోకమునకు ఉచితముగా బైబిలు సంబంధమైన విద్యను సమకూర్చు నిమిత్తము ప్రతిష్టింపబడింది.

**బైబిలు విద్య. లోకము కొరకు. ఉచితముగా.**

వర్తమాన కాలములో హితమైన, లేఖనానుసారమైన క్రైస్తవ నాయకత్వ శిక్షణ కొరకు ఇతోధికంగా అధికమవుతున్న విశ్వవ్యాప్త అవసరతకు ప్రతిస్పందనగా, మేము తేలికగా ఉపయోగించడానికి వీలైన, దాతల పోషణతో, బహుముఖ ప్రసార మాధ్యమముల ద్వారా ప్రయోగింపబడగల వేదపాఠ అధ్యయన శాల పాఠ్య క్రమమును ఐదు ప్రధాన భాషలలో (ఇంగ్లీష్, స్పానిష్, రష్యన్, మాండరిన్ చైనీస్, మరియు అరబిక్) సిద్ధం చేస్తున్నాము మరియు ఇది అత్యావశ్యకమైయున్న వారికి, ప్రాథమికంగా సంప్రదాయిక విద్యనభ్యసించడానికి అందుబాటులేని, లేదా ఆర్థికంగా భరించలేని క్రైస్తవ నాయకులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నాము. పాఠములన్నియు రచింపబడినవి, రూపొందింపబడినవి, మరియు సంస్థలోపలే సిద్ధంచేయబడుతున్నవి, మరియు శైలి మరియు నాణ్యతలో హిస్టరీ ఛానల్©లో ప్రసారమగువాటి వలెనున్నవి. క్రైస్తవ నాయకులకు శిక్షణ నిచ్చుటకు ఈ అసమానమైన, ఖర్చుకు తగిన ఫలితమునిచ్చు పద్ధతి చాలా కార్యసార్థకమైనదై యున్నదని ప్రపంచమందంతటను రుజువయ్యింది. విద్య మరియు సజీవ వ్యంగ్య చిత్రముల ఉపయోగములో ప్రయోజనపడు విశిష్టమైన వీడియో చిత్రముల ఉత్పత్తి విషయంలో మేము టెల్లి అవార్డ్స్ గెలుచుకున్నాము, మరియు మా పాఠ్య క్రమము ప్రస్తుతము 192 కంటే ఎక్కువ దేశాలలో ప్రయోగింపబడుతుంది. థర్డ్ మిలీనియం పరిచర్యల యొక్క సాహిత్యం మొదలగు వస్తువులైన డీవీడీ, ముద్రణ, ఇంటర్నెట్, ఉపగ్రహ దూరదర్శిని ప్రసారములు, మరియు రేడియో మరియు దూరదర్శిని ప్రసారముల రూపంలో వాడబడుతున్నవి.

ఈ పరిచర్యలను గూర్చి మరియు మీరు మాతో కలసి ఎలా పరిచర్య చేయవచ్చునో తెలిసికొనగోరుచున్నట్లయితే, అదనపు సమాచారం కొరకు http://thirdmill.org ను సందర్శించండి.

# విషయ సూచిక

ఉపోద్ఘాతము ........................................................................................1
గ్రంథకర్తృత్వము ........................................................................................1
**లూకా సువార్త........................................................................................2**
స్పష్టమైన ఆధారము ........................................................................................2
అంతర్గత ఆధారము........................................................................................3
**ఆదిమ సంఘము ........................................................................................4**
ప్రతులు ........................................................................................4
ఆదిమ సంఘ నాయకులు........................................................................................5
**క్రొత్త నిబంధన ........................................................................................7**
ఆధారాలు........................................................................................7
లూకా........................................................................................8
చారిత్రిక సందర్భము ........................................................................................9
**కాలము........................................................................................9**
క్రీ.శ. 70 తరువాత........................................................................................9
క్రీ.శ. 70 ముందు........................................................................................11
**వాస్తవిక శ్రోతలు........................................................................................12**
థెయొఫిలా ........................................................................................12
విస్తృత శ్రోతలు........................................................................................13
**సాంఘిక సందర్భము ........................................................................................13**
రోమా సామ్రాజ్యము........................................................................................13
యూదులు ........................................................................................15
వేదాంత నేపథ్యము ........................................................................................17
**పాత నిబంధన ........................................................................................18**
చరిత్ర ........................................................................................18
ఇశ్రాయేలు ........................................................................................20
**దేవుని రాజ్యము........................................................................................23**
యూదుల వేదాంతము ........................................................................................23
బాప్తిస్మమిచ్చు యోహాను ........................................................................................24
క్రైస్తవ వేదాంతము........................................................................................25
**లూకా సువార్త........................................................................................27**
యేసు ........................................................................................27
అపొస్తలులు ........................................................................................28
ముగింపు........................................................................................30



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# అపొస్తలుల కార్యములు

మొదటి పాఠము

అపొస్తలుల కార్యములు నేపథ్యము

## ఉపోద్ఘాతము

గొప్ప జర్మన్ స్వరకర్తయైన లుడ్విగ్ వాన్ బీతొవెన్ తన అందమైన మరియు నైపుణ్యంతో కూడిన రచనలను బట్టి ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికీ జ్ఞాపకం ఉన్నాడు. అయితే ఆయన సంగీతము అద్భుతంగా ఆకట్టుకున్న రీతిగానే, బీతొవెన్ యువకుడిగా ఉన్నప్పుడు నిదానముగా ఆరంభమైన వినికిడి లోపమును అనుభవించాడని జ్ఞాపకము చేసుకునప్పుడు అతని రచనలు మనలను మరింత ఆకట్టుకుంటాయి. వాస్తవానికి, బీతొవెన్ చెవిటివాడిగా ఉన్నప్పుడే చాలా గొప్ప రచనలు వ్రాశాడని గ్రహించడం ఆశ్చర్యం. బీతొవెన్ జీవిత నేపథ్యాన్ని తెలుసుకుంటే ఆయన సంగీతము మరింత ప్రభావవంతముగా ఉంటుంది.

ముఖ్యమైన మార్గాల్లో, లేఖనాలను మెచ్చుకోవడం అంటే బీతొవెన్‌ను మెచ్చుకోవడముతో సమానం. బైబిలులోని వివిధ పుస్తకాలు దేవుని ప్రత్యక్షతను ఎంత శక్తితో మరియు స్పష్టతతో ప్రకటిస్తాయో చూడటం అంత కష్టమేమీ కాదు. కానీ బైబిలు రచయితల నేపథ్యము, ప్రపంచము, వారి జీవితాలు మరియు ఉద్దేశాలు గురించి మనం నేర్చుకున్నప్పుడు, లేఖనముల పట్ల మన అవగాహన మరియు మెప్పు మరింత లోతుగా ఉంటాయి.

*అపొస్తలుల కార్యములు* అను మన పాఠ్యక్రమములో ఇది మొదటి పాఠము. ఈ పాఠ్యక్రమములో క్రొత్త నిబంధన యొక్క ఐదవ పుస్తకాన్ని మనము అన్వేషిస్తాము, దీనిని తరచుగా అపొస్తలుల కార్యములు అని పిలుస్తారు. ఈ పాఠానికి "అపొస్తలుల కార్యములు యొక్క నేపథ్యము" అనే పేరు పెట్టాము మరియు ఈ పుస్తకం యొక్క బోధనలను మరింత లోతుగా, స్పష్టంగా అర్థం చేసుకోవడానికి మరియు అభినందించడానికి మనకు సహాయపడే అనేక ప్రాథమిక విషయములను మనము పరిశీలిద్దాము.

మన పాఠమైన అపొస్తలుల కార్యములు యొక్క నేపథ్యం మూడు కీలకమైన అంశాలను చర్చిస్తుంది. మొదటిగా, పుస్తకము యొక్క గ్రంథకర్తృత్వమును పరిశీలిద్దాము. రెండవదిగా, దాని యొక్క చారిత్రిక నేపథ్యమును పరిశీలిద్దాము. మరియు మూడవదిగా, దాని యొక్క వేదాంత నేపథ్యమును పరిశీలిద్దాము. అపొస్తలుల కార్యములు గ్రంథకర్తృత్వముతో ఆరంభించుదాము.

## గ్రంథకర్తృత్వము

లేఖనమంతటి మాదిరిగానే, అపొస్తలుల కార్యములు కూడా పరిశుద్ధాత్మచే ప్రేరణ పొందింది. కానీ దాని యొక్క దైవావేశము మానవ రచయితల పట్ల మన దృష్టిని తగ్గించడానికి దారితీయకూడదు. పరిశుద్ధాత్ముడు



వీడియోలు, అధ్యయనమార్గదర్శిలు, మరియుఅనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

లేఖనము యొక్క వాస్తవిక రచనలను తప్పులు లేకుండా ఉంచినప్పటికి కూడా ఆయన మానవ రచయితల యొక్క వ్యక్తిత్వాలు, నేపథ్యాలు మరియు ఉద్దేశాలను ఉపయోగించుకున్నాడు.

అపొస్తలుల కార్యములు సాంప్రదాయకంగా మూడవ సువార్త రచయితయైన లూకాకు ఆపాదించబడింది. కానీ మూడవ సువార్త లేదా అపొస్తలుల కార్యములు రచయిత యొక్క పేరును మాత్రం ప్రత్యేకంగా ప్రస్తావించలేదు. కాబట్టి, లూకా గ్రంథకర్తృత్వమును గూర్చిన సాంప్రదాయ అభిప్రాయమును ధృవీకరించడానికిగల కారణాలను మనం చూడాలి.

మనము అపొస్తలుల కార్యములు గ్రంథకర్తృత్వమును మూడు కోణాల నుండి పరిశీలిద్దాము. మొదటిగా, అపొస్తలుల కార్యములను లూకా సువార్తతో పోల్చుదాము. రెండవదిగా, లూకా గ్రంథకర్తృత్వముకు సంబంధించి ఆదిమ సంఘ చరిత్ర మరియు దాని సాక్ష్యమును చూద్దాము. మరియు మూడవదిగా, లూకా ఈ పుస్తకాలు వ్రాసినట్లు సూచించే క్రొత్త నిబంధనలోని ఇతర అంశాలను క్లుప్తంగా పరిశీలిద్దాము. మొదటిగా లూకా సువార్త ద్వారా అపొస్తలుల కార్యములు రచయిత గురించి మనం నేర్చుకోగల విషయాలను చూద్దాము.

## లూకా సువార్త

అపొస్తలుల కార్యములను మూడవ సువార్తతో పోల్చి చూచినప్పుడు, ఒకే వ్యక్తి రెండు పుస్తకాలను వ్రాసినట్లు గట్టిగా సూచించే రెండు రకాల సాక్ష్యములు వెలువడతాయి. ఒక వైపు, ఈ దిశను సూచించే స్పష్టమైన సమాచారం రెండు పుస్తకాలలో నేరుగా పేర్కొన్నబడింది. మరోవైపు, ఈ పుస్తకాల శైలి మరియు విషయ సూచిక నుండి వెలువడే అంతర్గత ఆధారము కూడా ఉంది. రెండు పుస్తకాలను ఒకే రచయిత వ్రాశాడని సూచించు స్పష్టమైన ఆధారాముతో ప్రారంభిద్దాము.

### స్పష్టమైన ఆధారము

అపొస్తలుల కార్యములు 1:1లోని, అపొస్తలుల కార్యములు యొక్క పరిచయ పలుకుల్లో మనము ఈ మాటలు చదువుతాము:

> ఓ థెయొఫిలా, యేసు ఆయన చేయుటకును బోధించుటకు ఆరంభించిన వాటినన్నిటిని గూర్చి నా మొదటి గ్రంథమును రచించితిని (అపొస్తలుల కార్యములు 1:1).

ఇక్కడ రచయిత తన “మొదటి గ్రంథము” గురించి మాట్లాడాడు, అంటే అపొస్తలుల కార్యములు కనీసము రెండు వాల్యుముల్లో ఒకటిగా ఉంది. ఈ పుస్తకము థెయొఫిలా అను వ్యక్తికి వ్రాశానని కూడా ఆయన సూచించాడు. ఇప్పుడు లూకా 1:1-4లో ఇదే విధమైన పరిచయ పలుకులు వినండి.

> ఆరంభమునుండి కన్నులార చూచి వాక్యసేవకులైనవారు మనకు అప్పగించిన ప్రకారము మనమధ్యను నెరవేరిన కార్యములనుగూర్చి వివరముగ వ్రాయుటకు అనేకులు పూనుకొన్నారు గనుక నీకు ఉపదేశింపబడిన సంగతులు నిశ్చయముగా

> జరిగినవని నీవు తెలిసికొనుటకు వాటినన్నిటిని మొదటనుండి తరచి పరిష్కారముగా తెలిసికొనియున్న నేనును నీ పేరట వాటినిగూర్చి వరుసగా రచించుట యుక్తమని యెంచితిని (లూకా 1:1-4).

మరోసారి, ఈ వాక్యభాగం థెయోఫిలా అనే వ్యక్తినే సూచిస్తుంది. కానీ మొదటి పుస్తకము గూర్చి ఎటువంటి సూచనా లేదు.

అపొస్తలుల కార్యములు మరియు మూడవ సువార్త రెండూ థెయోఫిలాకు అంకితం చేయబడ్డాయి, మరియు అపొస్తలుల కార్యములు "మొదటి గ్రంథమును" సూచిస్తుంది. ఈ పుస్తకాల రచయిత కనీసం రెండు వాల్యూంలను వ్రాశాడని ఈ వాస్తవాలు బలమైన సాక్ష్యమును అందిస్తున్నాయి, లూకా సువార్త మొదటి వాల్యూం మరియు అపొస్తలుల కార్యములు రెండవ వాల్యూం. వాస్తవానికి, ఒక రచయిత రెండు-వాల్యూమ్లను వ్రాసినప్పుడు ఈ రెండు పరిచయ పలుకుల మధ్య సంబంధం ప్రాచీన సాహిత్య ఆచారమును ప్రతిబింబిస్తుంది. ఉదాహరణకు, జోసిఫస్, *ఎగెనెస్ట్ అపియన్* అను రెండు-వాల్యూమ్లు వ్రాశాడు, ఆ రెండు వాల్యూమ్లలోనూ ఒకే విధమైన పరిచయ పలుకులు ఉన్నాయి.

ఈ స్పష్టమైన ఆధారాలకు మించి, ఒకే రచయిత వ్రాశాడను సూచించే పరస్పర సంబంధాలు అపొస్తలుల కార్యములు మరియు మూడవ సువార్త మధ్య ఉన్నాయి. అనేక క్రొత్త నిబంధన పండితులు ఈ రెండు పుస్తకాల మధ్య సారూప్యతలను ఎత్తి చూపారు. వీటిని క్లుప్తంగా ప్రస్తావించడానికి మాత్రమే సమయం సరిపోతుంది, అయితే ఒకే రచయిత వ్రాశాడని సూచించు ముఖ్యమైన అంతర్గత ఆధారమును అవి మనకు అందిస్తాయి.

## అంతర్గత ఆధారము

ఇంతకు మునుపే చూసినట్లుగా, రచయిత వివిధ రకాల వనరులను పరిశోధించి, వరుసగా రచించి థెయోఫిలాకు అంకితము చేశాడని లూకా 1:1-4 పేర్కొంది. కాబట్టి, లూకా సువార్త మరియు అపొస్తలుల కార్యములోని కథనాలు ఒకే క్రమము మరియు ఆకృతిలో ఉన్నాయని చాలామంది పండితులు గుర్తించడం ఆశ్చర్యకరం కాదు. పుస్తకాలు కూర్పు చేయబడిన పద్ధతిలో కూడా అనేక సారూప్యతలు ఉన్నాయి. పుస్తకాలు రెండూ ఉపాఖ్యాన శైలిలో కొనసాగుతాయి, మరియు దాదాపు ఒకే పరిమాణం గలవి, ప్రతి ఒక్కటి ప్రామాణిక-పరిమాణ జాబితాను కలిగినవిగా ఉన్నాయి.

దీనికి మించి, ప్రతి పుస్తకంలో ఒకే విధమైన కాలక్రమానుసారం ఉంది. లూకా సువార్త మరియు అపొస్తలుల కార్యములు రెండూ దాదాపు ఒకే కాలవ్యవధిని కలిగియున్నాయి. మరియు పుస్తకాల మధ్య సమాంతర అంశాలు కూడా ఉన్నాయి. ఒక ఉదాహరణగా, యూదా మతముకు రాజధాని మరియు యూదుల రాజ సామర్థ్యముకు పీఠముగా ఉన్న యెరూషలేములో యేసు అప్పగించబడుట, విచారణ, బాధలు, మరణం మరియు విజయముతో సువార్త ముగించబడింది. దీనికి అనుగుణంగా, అపొస్తలుల కార్యములు అపొస్తలుడైన పౌలు యొక్క రోమా ప్రయాణము, అరెస్టు, విచారణ మరియు శ్రమ మొదలుకొని, ప్రపంచము యొక్క

సార్వభౌమ అధికారపు రాజాధాని నగరములో క్రీస్తు సువార్తను విజయవంతంగా ప్రకటించుటతో ముగించబడింది.

అంతేకాక, పుస్తకాలు రెండూ ఒకే కథకు చెందినవి గనుక వాటి మధ్య సారూప్యతలు ఉన్నాయి. లూకా సువార్తలో కొన్ని ఆకాంక్షలు అపొస్తలుల కార్యములో నెరవేర్చబడినవను వాస్తవమును మనము ఇక్కడ గమనించాలి. ఉదాహరణకు, లూకా సువార్త ప్రారంభంలో, యేసు అన్యజనులకు వెలుగైయున్నాడని నమ్మకమైన సుమెయోను ప్రకటించాడు. లూకా 2:30-32లో ఆయన మాటలను వినండి:

> **అన్యజనులకు నిన్ను బయలుపరచుటకు వెలుగుగాను నీ ప్రజలైన ఇశ్రాయేలుకు మహిమగాను నీవు సకల ప్రజలయెదుట సిద్ధపరచిన నీ రక్షణ నేను కన్నులార చూచితిని (లూకా 2:30-32).**

లూకా సువార్తలోని యేసు పరిచర్య దేవుని రక్షణ మరియు ఇశ్రాయేలుకు ఇవ్వబడిన వాగ్దానాన్ని వివరిస్తుంది. అయితే దేవుని రక్షణ అన్యజనులకు వెలుగుగా ముఖ్యమైన మార్గాల్లో బయలుపరచబడుట అపొస్తలుల కార్యములలో మాత్రమే మనం చూస్తాము. ఇవి మరియు ఇతర సారూప్యతలు రెండు రచనల మధ్య ఒకే సాధారణ విమోచన-చారిత్రిక దృష్టిని అదే విధముగా ఉద్దేశమును మరియు నమ్మకమును కూడా సూచిస్తాయి. మరియు ఒకే రచయిత వ్రాసిన రచనలను చూస్తున్నామని కూడా ఈ సారూప్యతలు సూచిస్తున్నాయి.

## ఆదిమ సంఘము

ఇప్పటివరకు మనము అపొస్తలుల కార్యములు మరియు లూకా సువార్తను ఒకే వ్యక్తి వ్రాశాడను సూచించు కొన్ని ఆధారాలను చూశాము గనుక, ఇప్పుడు ఆదిమ సంఘ చరిత్ర అందించు ఆధారమును చూచుటకు సిద్ధముగా ఉన్నాము. క్రీ. శ. రెండవ శతాబ్దము మొదలుకొని నాల్గవ శతాబ్దము వరకు, పౌలు ప్రయాణ సహచరుడైన లూకా అపొస్తలుల కార్యములు మరియు లూకా సువార్త రెండింటికీ రచయితగా ఉన్నాడని ఆదిమ సంఘము సాక్ష్యమిచ్చింది. ఈ సాక్ష్యాన్ని క్లుప్తంగా రెండు విధాలుగా పరిశీలిద్దాము. మొదటిగా, బైబిలు యొక్క మరియు బైబిలును గూర్చిన ఆరంభ వ్రాతప్రతులను చూద్దాము. రెండవదిగా, ఆదిమ సంఘ నాయకులు లూకా గ్రంథకర్తృత్వము గురించి ఏమి వ్రాశారో చూద్దాము. కొన్ని పురాతన వ్రాతప్రతుల సాక్ష్యాలతో ప్రారంభిద్దాము.

### ప్రతులు

పపిరస్ 75గా పిలువబడే అత్యంత పురాతన వ్రాతప్రతు, 1952లో ఐగుప్తులో కనుగొనబడింది. ఇది కాగితము మీద వ్రాయబడింది మరియు కొన్ని ఆరంభ క్రొత్త నిబంధన ప్రతుల ఆధారమును కలిగి ఉంది. ఇది బహుశా క్రీ.శ. 175 నుండి 200 మధ్య కాలములో కాపీ చేయబడింది మరియు ఇందులో లూకా సువార్త మరియు యోహాను సువార్తలోని కొన్ని భాగాలు ఉన్నాయి. రెండు సువార్తల మధ్య వాటి విషయసూచిక



వీడియోలు, అధ్యయనమార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

గురించి రెండు వివరణలు వ్రాయబడ్డాయి. లూకా సువార్త ముగింపు తరువాత, వ్రాతప్రతులో "*యువాంగిలియోన్ కాటా లోకన్*" లేదా "లూకా వ్రాసిన సువార్త" అనే పదాలు ఉన్నాయి. మరియు ఈ పదాల వెంటనే "యువాంగిలియోన్ కాటా యువన్నాన్," లేదా "యోహాను వ్రాసిన సువార్త" అను వ్యక్తీకరణం ఉంది. సువార్తకు ముందు ఉన్న "లూకా వ్రాసిన సువార్త" అను ముందుమాట లూకా సువార్తగా గుర్తించబడిందని ఈ గమనికలు సూచిస్తాయి. మూడవ సువార్తను లూకా వ్రాసినట్లు ఆది నుండే అంగీకరించబడిందని ఈ వ్రాతప్రతు ఆధారము సూచిస్తుంది. అంతమాత్రమే గాక, అపొస్తలుల కార్యములు వ్రాసినది కూడా లూకానే అని సూచిస్తుంది.

రెండవదిగా, సుమారు క్రీ.శ. 170 నుండి 180 కాలపు మురటోరియన్ ఫ్రాగ్మెంట్, ఆదిమ సంఘము ప్రామాణికముగా అంగీకరించిన క్రొత్త నిబంధన పుస్తకాల జాబితాను అందించిన మొట్టమొదటి ప్రతుగా పరిగణించబడింది. లూకా సువార్తను లూకా వ్రాశాడని ధృవీకరించిన తరువాత, అపొస్తలుల కార్యములు కూడా లూకానే వ్రాశాడని ఇది స్పష్టంగా సూచిస్తుంది. 34 నుండి 36 వరుసలలో మనము ఈ మాటలు చదువుతాము:

> **అంతేకాక, అపొస్తలులు చేసిన కార్యములన్ని ఒక పుస్తకంలో వ్రాయబడ్డాయి.... ఆయన సమక్షంలో జరిగిన వ్యక్తిగత సంఘటనలను లూకా సంకలనం చేశాడు.**

రెండవ శతాబ్దములో, అపొస్తలుల కార్యములు వ్రాసినది లూకానే అని మరియు అందులో వివరించబడిన కనీసము కొన్ని సంఘటనలకు ప్రత్యక్ష సాక్షిగా ఉన్నాడని అనేకులు అంగీకరించినట్లు ఈ ప్రకటన తెలియజేస్తుంది.

మూడవదిగా, యాంటీ మార్సియోనైట్ ప్రోలాగ్ అని పిలవబడే, మూడవ సువార్త పరిచయం, సుమారు క్రీ.శ. 160 నుండి 180 మధ్యలో వ్రాయబడింది, ఇది లూకా మరియు అపొస్తలుల కార్యములు గ్రంథకర్తృత్వము గురించి ఈ విధముగా వివరిస్తుంది:

> **లూకా, పరిశుద్ధాత్మతో నింపబడి, ఈ సువార్త అంతటినీ సంకలనం చేసి...**
> **అటుతరువాత ఆ లూకానే అపొస్తలుల కార్యములు కూడా వ్రాశాడు.**

ఈ ఆరంభ వ్రాతప్రతు ఆధారముకు మించి, లూకా మూడవ సువార్త మరియు అపొస్తలుల కార్యములు రెండింటిని వ్రాశాడని సూచించు ఆదిమ సంఘ నాయకుల సాక్ష్యము కూడా మనకు ఉంది.

### ఆదిమ సంఘ నాయకులు

క్రీ.శ. 130 నుండి 202 వరకు నివసించిన సంఘ పితరుడైన ఐరేనియస్, మూడవ సువార్త లూకా వ్రాశాడని విశ్వసించాడు. తన రచనయైన, *ఎనెగెస్ట్ హెరెసిస్*, పుస్తకము 3, అధ్యాయము 1 భాగము 1లో ఇలా వ్రాశాడు:

> పౌలు సహచరుడైన లూకా కూడా, ఆయన బోధించిన సువార్తను ఒక పుస్తకంలో నమోదు చేశాడు.

ఇక్కడ పౌలు ప్రకటించిన సువార్తను నమోదు చేసిన పుస్తకము అపొస్తలుల కార్యములు అని ఐరేనియస్ సూచించాడు. అపొస్తలుల కార్యములను లూకా వ్రాశాడని సూచించు ప్రత్యక్ష ఆధారం ఐరేనియస్ కు అందుబాటులో ఉన్నదని ఒక మంచి చారిత్రిక ఆధారము సూచిస్తుంది గనుక ఆయన మాటలు ప్రాముఖ్యమైనవి.

సుమారు క్రీ.శ 150 నుండి 215 వరకు నివసించిన అలెగ్జాండ్రియ వాడైన క్లెమెంట్ కూడా అపొస్తలుల కార్యములు రచయిత లూకా అని పేర్కొన్నాడు. తన రచనయైన *స్ట్రోమాటా* లేక ఇతరత్రా విషయాలు, పుస్తకం 5, అధ్యాయం 12లో ఈ మాటలు వ్రాశాడు:

> “ఏథెన్సు వారలారా, మీరు సమస్త విషయములలో అతి దేవతాభక్తిగలవారై యున్నట్టు నాకు కనబడుచున్నది” అని పౌలు చెప్పినట్లు అపొస్తలుల కార్యములలో లూకా వివరించాడు.

మరియు క్రీ.శ. 155 నుండి 230 వరకు నివసించిన తెర్తుల్లు, తన రచనయైన *ఎనెగెస్ట్ మార్షియన్*, పుస్తకము 4, అధ్యాయము 2లో ఈ మాటలు వ్రాశాడు:

> కాబట్టి, అపొస్తలులందరిలో, యోహాను మరియు మత్తయి మనలో విశ్వాసము మొదట నాటారు... అటుతరువాత లూకా మరియు మార్కు దానిని నవీకరించారు.

ఇక్కడ, తెర్తుల్లు ప్రత్యేకముగా మూడవ సువార్తను లూకాకు ఆపాదించాడు.

చివరగా, గొప్ప సంఘ చరిత్రకారుడైన యుసేబియస్, క్రీ.శ. 323లో వ్రాస్తూ, తన రచనయైన *ఎక్లీసియాస్టికల్ హిస్టరీ*, పుస్తకము 1, అధ్యాయము 5, భాగము 3లో, అపొస్తలుల కార్యములు రచయిత లూకా అని వ్రాశాడు. ఆయన అక్కడ ఏమి వ్రాశాడో వినండి:

> లూకా... అపొస్తలుల కార్యములలో జనాభా లెక్కల గురించి ప్రస్తావించాడు.

ఈ విధమైన ధృవీకరణ ప్రకటనలతో పాటు, లూకా అపొస్తలుడుగా నియమించబడనప్పటికీ, ఆయన తప్ప మరెవరూ మూడవ సువార్త మరియు అపొస్తలుల కార్యములు వ్రాసినట్లు ఆదిమ సంఘ సాహిత్యంలో ఒక సూచన కూడా లేదని స్పష్టంగా తెలుస్తుంది. ఇటువంటి ఆధారముల కారణంగా, ఆదిమ సంఘము లూకా గ్రంథకర్తృత్వమును క్రొత్తగా సృష్టించలేదు, కానీ అది సత్యముగా పొందుకున్న దానిని ఆమోదించింది: లూకా ఈ రెండు పుస్తకాలను వ్రాశాడు.

## క్రొత్త నిబంధన

అపొస్తలుల కార్యములు మరియు మూడవ సువార్త లూకా వ్రాశాడని ధృవీకరించడానికి ఒక మంచి కారణం ఉందని మరియు ఈ రచయిత లూకాయే అని ఆదిమ సంఘము సాక్ష్యమిచ్చిందని ఇప్పటివరకు మనము చూశాము. కాబట్టి లూకా గురించి క్రొత్త నిబంధనలోని ఇతర వాక్యభాగాల నుండి మనం ఏ విధమైన అనుమితులను తీసుకోవచ్చో ఇప్పుడు చూద్దాము.

ఈ ఆధారమును రెండు విధాలుగా పరిశీలిద్దాము. మొదటిగా, అనామధేయ రచయితను గూర్చి క్రొత్త నిబంధనలో నుండి వెలువడు కొన్ని ఆధారాలు గమనించుదాము. మరియు రెండవదిగా, ఈ ఆధారాలను లూకా గూర్చి మనకు ఉన్న సమాచారముతో పోల్చుదాము. రచయితను గూర్చిన ఆధారాలను చూచుటతో ఆరంభించుదాము.

### ఆధారాలు

మనము ఇంతకు ముందు చెప్పినట్లుగా, అపొస్తలుల కార్యములు రచయిత తన్నుతాను పేరుతో గుర్తించుకోలేదు. స్పష్టంగా, ఆయన ప్రాపకుడైన థెయొఫిలా కొరకు తన పేరును ప్రస్తావించవలసిన అవసరం లేదని భావించాడు. లూకా 1:3లో, "రచించుట యుక్తమని యెంచితిని" అని, మరియు అపొస్తలుల కార్యములు 1:1లో "నా మొదటి గ్రంథమును రచించితిని" అని చెప్పాడు. తాను ఎవరో తన ప్రాపకుడికి తెలుసు అని రచయిత భావించాడు. ఇది థెయొఫిలాకు సమస్యగా లేనప్పటికీ, ఆధునిక పాఠకులలో మాత్రం అనేక ప్రశ్నలను లేవనెత్తుతుంది.

అదే సమయంలో, మన రచయితను గూర్చి క్రొత్త నిబంధన అనేక విషయాలు తెలియజేస్తుంది. మొదటిగా, ఆయన అపొస్తలుడు కాదు. వాస్తవానికి, యేసు పరలోకానికి ఆరోహణమైన తరువాతే ఆయన విశ్వాసంలోకి వచ్చాడు. లూకా 1:1-2లో ఈ వివరాలను వినండి:

> ఆరంభమునుండి కన్నులార చూచి వాక్యసేవకులైనవారు మనకు అప్పగించిన ప్రకారము మనమధ్యను నెరవేరిన కార్యములనుగూర్చి వివరముగ వ్రాయుటకు అనేకులు పూనుకొన్నారు గనుక (లూకా 1:1-2)

యేసు జీవిత సంఘటనలు మనకు అప్పగించబడ్డాయని రచయిత చెప్పినప్పుడు, తాను యేసు జీవితానికి ప్రత్యక్ష సాక్షి కాడని సూచించాడు.

రెండవదిగా, అపొస్తలుల కార్యములు మరియు లూకా సువార్త యొక్క గ్రీకు శైలి రచయిత విద్యావంతుడు అని సూచిస్తుంది. క్రొత్త నిబంధన గ్రంథములో చాలా పుస్తకాలు సాధారణంగా స్పష్టమైన గ్రీకు భాషా శైలిలో వ్రాయబడినవి. అయితే లూకా సువార్త మరియు అపొస్తలుల కార్యములు భాష ఉపయోగములో మరింత లౌకికత చూపుతాయి.

మూడవదిగా, రచయిత పౌలుతో కలసి ప్రయాణం చేశాడని అపొస్తలుల కార్యములు యొక్క రెండవ భాగం సూచిస్తుంది. అపొస్తలుల కార్యములు ఆరంభ అధ్యాయాలలో, కథనాలు ప్రథమ పురుషలో ఉన్నాయి.



వీడియోలు, అధ్యయనమార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

కాని అపొస్తలుల కార్యములు 16 ఆరంభము మొదలుకొని, కథనములు తరచూ “మేము” మరియు “మనము” వంటి ఉత్తమ పురుష దృక్కోణమును ఉపయోగిస్తాయి. ఈ విధమైన భాషను అపొస్తలుల కార్యములు 16:10-17; 20:5-15; 21:1-18; మరియు 27:1-28:16లో మనము చూస్తాము. పౌలు యొక్క తరువాత మిషనరీ ప్రయాణములో మరియు కైసరియ నుండి రోముకు చేసిన పర్యటనలో రచయిత పౌలుతో కలిసి ఉన్నట్లు ఈ వాక్యభాగాలు సూచిస్తున్నాయి.

ఇప్పటివరకు మనము మన రచయిత గురించి కొన్ని ఆధారాలు తెలుసుకున్నాము, గనుక లూకా గూర్చి మనకు తెలిసిన విషయాలకు ఈ వివరాలు ఎంతవరకు సరిపోతాయో చూచుటకు సిద్ధముగా ఉన్నాము.

## లూకా

లూకా సువార్త మరియు అపొస్తలుల కార్యముల యొక్క రచయిత గురించి మనకు తెలిసిన విషయాలను మరోసారి చూద్దాం: ఆయన అపొస్తలుడు కాడు. ఆయన విద్యావంతుడుగా కనిపిస్తున్నాడు. మరియు ఆయన పౌలు ప్రయాణ సహచరుడు. లూకా గురించి మనకు తెలిసిన వాటితో ఈ వివరాలు ఎలా సరిపోతాయి?

మంచిది, మొదటిగా, లూకా అపొస్తలుడు కాదు. అపొస్తలులు సంఘముకు పునాదిగా పనిచేశారు, సంఘము స్థాపించి లోపాలు మరియు తప్పిదముల నుండి దానిని కాపాడటానికి క్రీస్తు తరపున ప్రత్యేకమైన అధికారాన్ని ఉపయోగించారు. మరియు అపొస్తలుల కార్యములు 1:21-22 ప్రకారం, అపొస్తలులకు యేసు స్వయంగా శిక్షణ ఇచ్చాడు. కానీ లూకా యేసును వ్యక్తిగతంగా ఎప్పుడూ కలవలేదు మరియు అపొస్తలులకు చెందిన అధికారాన్ని పొందానని ఎప్పుడు చెప్పలేదు. బదులుగా, ఆయన పౌలు మిషనరీ యాత్రల్లో నమ్మకమైన సహాయకుడుగా ఉన్నాడు. ఆయన అపొస్తలుడి సేవకుడు, లేదా పౌలు ఫిలేమోను 24వ వచనంలో వివరించినట్లుగా, అపొస్తలుడి యొక్క “జతపనివాడు.”

రెండవదిగా, లూకా విద్యావంతుడు అనునది వాస్తవం. కొలస్సయులు 4:14లో దీనిని మనం పరోక్షంగా చూడవచ్చు, అక్కడ పౌలు లూకాను వైద్యునిగా గుర్తించాడు. క్రొత్త నిబంధన కాలములో వైద్యము అనేది నేటివలె ఒక క్రమబద్ధమైన శిక్షణగా లేనప్పటికీ, నైపుణ్యత మరియు ప్రతిభ కలిగిన వ్యక్తులను మాత్రమే వైద్యులుగా భావించేవారు

మూడవదిగా, లూకా పౌలు ప్రయాణ సహచరుడు. లూకా తనతో ప్రయాణం చేశాడని అపొస్తలుడైన పౌలు కొలొస్సయులు 4:14; 2 తిమోతి 4:11; మరియు ఫిలేమోను 24లో పేర్కొన్నాడు.

అపొస్తలుల కార్యముల యొక్క గ్రంథకర్తృత్వమును గూర్చిన అంశమును ఈ విధముగా సంకలనం చేయవచ్చు. అపొస్తలుల కార్యములు లూకా వ్రాశాడని సూచించు అనేక చారిత్రిక ఆధారాలు ఉన్నాయి. లూకా మరియు అపొస్తులుల కార్యములకు ఒకే రచయిత ఉన్నాడు. ఆదిమ సంఘ సాక్ష్యం గ్రంథకర్తృత్వమును ఎల్లప్పుడు లూకాకు ఆపాదిస్తుంది. మరియు బైబిలు ఈ ఆలోచనకు అనుగుణంగా ఉంది. ఈ ఆధారాల వెలుగులో, మూడవ సువార్త మరియు అపొస్తలుల కార్యములు రెండింటినీ లూకా వ్రాశాడని నమ్మడానికి

మంచి కారణం ఉంది. మరియు లూకా తాను వివరించిన విషయాలకు అద్భుతమైన ప్రాప్యత మరియు సామీప్యతను కలిగియున్నాడని మనం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి.

# చారిత్రిక సందర్భము

ఇప్పటివరకు మనము లూకా గ్రంథకర్తృత్వమును చూశాము గనుక, అపొస్తలుల కార్యముల యొక్క చారిత్రిక సందర్భమును చూచుటకు సిద్ధముగా ఉన్నాము. లూకా ఎప్పుడు వ్రాశాడు? మరియు ఎవరికి వ్రాశాడు?

అపొస్తలుల కార్యములు చారిత్రక సందర్భమును మనము పరిశీలిస్తుండగా, మూడు అంశాలు చూద్దాము. మొదటిగా, అపొస్తలుల కార్యములు కూర్పు చేయబడిన కాలమును, అనగా అపొస్తలుల కార్యములను లూకా ఎప్పుడు వ్రాశాడు అనే ప్రశ్నను చూద్దాము. రెండవదిగా, వాస్తవిక శ్రోతలను పరిశీలన చేద్దాము. మరియు మూడవదిగా, శ్రోతల యొక్క సాంఘిక సందర్భమును చూద్దాము. ఈ విషయాలను పరిశీలిస్తే, వివరించబడిన సంఘటనలకు లూకా దగ్గరగా ఉన్నాడని మరింత స్పష్టం చేయడానికి సహాయపడుతుంది. క్రీ.శ. మొదటి శతాబ్దంలో సువార్త చూపిన ప్రభావమును మరింత లోతుగా మరియు పూర్తిగా అర్థం చేసుకోవడానికి కూడా ఇది మనకు సహాయపడుతుంది. పుస్తకము వ్రాయబడిన కాలముతో ఆరంభించుదాము.

## కాలము

అపొస్తలుల కార్యములు వ్రాయబడిన కాలమును గూర్చి అనేక భిన్నమైన అభిప్రాయములు ఉన్నప్పటికీ, క్రొత్త నిబంధన పండితుల అభిప్రాయములను సాధారణంగా రెండు మౌళిక ధోరణులలో విభజించవచ్చు. ఒక వైపు, క్రీ.శ. 70లో యెరూషలేము దేవాలయము నాశనము చేయబడిన తరువాత లూకా వ్రాశాడని కొందరు వాదించారు. మరోవైపు, క్రీ.శ. 70లో యెరూషలేము దేవాలయము నాశనము చేయబడక మునుపే లూకా వ్రాశాడని మరికొందరు వాదించారు. క్రీ.శ. 70లో జరిగిన విషాద సంఘటనలు యూదుల చరిత్రలో కీలకమైనవి, కాబట్టి ఈ విషయాలపై అభిప్రాయములను గూర్చి ఆలోచన చేయుట సహాయకరంగా ఉంటుంది. మనము ఈ ప్రతి దృక్పథమును పరిశీలిద్దాము, లూకా క్రీ.శ. 70 తరువాత వ్రాశాడను అభిప్రాయముతో మొదలుపెడదాము.

### క్రీ.శ. 70 తరువాత

అపొస్తలుల కార్యములు క్రీ.శ 70 తరువాత వ్రాయబడింది అను అభిప్రాయము కలిగి ఉన్న పండితులు, తమ అభిప్రాయమును అనేక పరిశీలనలపై ఆధారితము చేస్తారు ఉదాహరణకు, అపొస్తలుల కార్యములు యొక్క ఆశావాదం క్రీ.శ. 80 నుండి 90 మధ్య వ్రాయబడిన కాలమును సూచిస్తుందని చాలా



వీడియోలు, అధ్యయనమార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

మంది పేర్కొన్నారు. ఈ దృక్కోణములో, అపొస్తలుల కార్యములు ఆదిమ సంఘమును గూర్చి చాల సానుకూలంగా ఉంది. బదులుగా, ఇది ఆదిమ సంఘపు గత స్మృతులను జ్ఞాపకం చేస్తుంది మరియు సంఘటనల నుండి అనేక సంవత్సరముల దూరమును సూచిస్తుంది. అపొస్తలుల కార్యములు సంఘము లోపల మరియు వెలుపల ఉన్నటువంటి వివిధ సమస్యలను సమాధానకారముగా చర్చించు విషయమును ఇది విస్మరిస్తుంది.

చాలా వరకు, అపొస్తలుల కార్యములలో కొంత భాగము యూదుల చరిత్రకారుడైన జోసిఫస్ రచనల మీద ఆధారితమైనది గనుక అపొస్తలుల కార్యములు క్రీ.శ. 70 తరువాత వ్రాయబడిందని కొందరు నమ్ముతారు.

జోసిఫస్ యొక్క సంబంధిత రచనలు క్రీ.శ. 79 కంటే ముందు వ్రాయబడలేదు, మరియు క్రీ.శ. 85 కంటే ముందు విస్తృతంగా అందుబాటులో కూడా లేవు. కాబట్టి, అపొస్తలుల కార్యములు జోసిఫస్ రచనల మీద ఆధారితమైనదని చెప్పేవారు, అపొస్తలుల కార్యములు క్రీ.శ. 79 కంటే ముందు వ్రాయబడలేదు కాని బహుశా క్రీ.శ. 85 తరువాత వ్రాయబడి ఉండవచ్చు అని చెబుతారు.

ఈ అభిప్రాయము కలిగినవారు అపొస్తలుల కార్యములు మరియు జోసిఫస్ రచనలకు మధ్య అనేక సంబంధములను గుర్తించినప్పటికీ, కేవలము నాలుగు సంబంధములను మాత్రమే మనము చూద్దాము.

మొదటిగా, అపొస్తలుల కార్యములు 5:36 యూదా విప్లవకారుడైన థూదాను సూచిస్తుంది, ఈయనను గూర్చి జోసిఫస్ రచనయైన *యాంటిక్విటీస్* పుస్తకము 20, భాగము 97 కూడా ప్రస్తావిస్తుంది. రెండవదిగా, అపొస్తలుల కార్యములు 5:37 విప్లవకారుడును గలిలయుడైన యూదాను గూర్చి ప్రస్తావిస్తుంది, ఈయనను గూర్చి జోసిఫస్ రచనలైన యాంటిక్విటీస్ పుస్తకము 18, భాగములు 1 నుండి 8 వరకు అదే విధంగా జ్యూవిష్ వార్స్ పుస్తకము 2, భాగము 117 మరియు 118లో ప్రస్తావించబడింది. మూడవదిగా, అపొస్తలుల కార్యములు 21:38 ఐగుప్తీయుడుగా పిలువబడిన విప్లవకారుని గురించి ప్రస్తావిస్తుంది, ఈయనను గూర్చి జోసిఫస్ రచనలైన జ్యూవిష్ వార్స్ పుస్తకము 2, భాగము 261 నుండి 263 వరకు, అదే విధంగా యాంటిక్విటీస్ పుస్తకము 20, భాగము 171లో కూడా ప్రస్తావించబడింది. మరియు నాల్గవదిగా, అపొస్తలుల కార్యములు 12:19-23లో హేరోదు మరణమును గూర్చిన వివరణ, జోసిఫస్ రచనయైన యాంటిక్విటీస్ పుస్తకము 19, భాగములు 343 నుండి 352 మీద ఆధారితమైనదని అనేక అనువాదికులు వాదించారు.

ఈ తార్కిక విధానాలను అనుసరించే అనేకమంది వ్యాఖ్యాతలు ఉన్నప్పటికీ, అపొస్తలుల కార్యములు మరియు జోసిఫస్ రచనల మధ్య సమాంతరాలు, అపొస్తలుల కార్యములు జోసిఫస్ రచనలపై ఆధారితమైనదని రుజువు చేయలేవు అను విషయాన్ని మనము ఉద్ఘాటించాలి. వాస్తవానికి, అపొస్తలుల కార్యములలోని సంఘటనల వర్ణన జోసిఫస్ వర్ణనలకు భిన్నంగా ఉంటుంది. కాబట్టి, అపొస్తలుల కార్యములు మరియు జోసిఫస్ రచనలు సుప్రసిద్ధ చారిత్రిక సంఘటనలను విడివిడిగా వ్రాశాయి లేదా ఒకే వనరును ఉపయోగించాయి అని చెప్పవచ్చు. ఇక్కడ పేర్కొనబడిన వ్యక్తులు సాపేక్షంగా ప్రసిద్ధి చెందిన చారిత్రిక వ్యక్తులు కాబట్టి వారిని గూర్చి ఒకటి కంటే ఎక్కువ చారిత్రిక రికార్డులు నమోదు చేశాయని గుర్తించుట ఆశ్చర్యము

కాదు. మరియు అంతకంటే ఎక్కువగా, ఛూదా విషయంలో మనము ఒక సాధారణ పేరును గూర్చి చర్చించుచున్నాము. ఇక్కడ ఒకే పేరు కలిగిన ఇద్దరు వేర్వేరు వ్యక్తులు దృష్టిలో ఉన్నారు అని చెప్పవచ్చు.

## క్రీ.శ. 70 ముందు

అపొస్తలుల కార్యములు వ్రాయబడిన కాలమును గూర్చిన రెండవ ప్రధాన అభిప్రాయం ఏమనగా ఇది దేవాలయము నాశనము చేయబడక మునుపు వ్రాయబడింది. ఈ మునుపటి కాలముకు అనుకూలంగా చాలా ఆధారాలు ఉన్నాయి, కాని మన ఉద్దేశాల కొరకు అపొస్తలుల కార్యములు చివరి సన్నివేశం ద్వారా మనం నిర్ధారించగల విషయముపై దృష్టి పెడతాము.

అపొస్తలుల కార్యములు 28:30-31లోని చివరి రెండు వచనాలు వినండి. అక్కడ లూకా పౌలు గురించి ఈ మాటలు వ్రాశాడు:

> **పౌలు రెండు సంవత్సరములు పూర్తిగా తన సొంత అద్దె యింట కాపురముండి, తనయొద్దకు వచ్చువారినందరిని సన్మానించి, ఏ ఆటంకమును లేక పూర్ణ ధైర్యముతో దేవుని రాజ్యమును గూర్చి ప్రకటించుచు, ప్రభువైన యేసు క్రీస్తును గూర్చిన సంగతులు బోధించుచు ఉండెను (అపొస్తలుల కార్యములు 28:30-31).**

పౌలు రోములో గృహ నిర్బంధంలో క్రైస్తవ సువార్తను ధైర్యంగా ప్రకటిస్తున్న అంశముతో అపొస్తలుల కార్యములు ముగుస్తుంది. ఈ ముగింపు అపొస్తలుల కార్యములు క్రీ.శ. 70కు మునుపే వ్రాయబడిందని సూచించు ప్రాముఖ్యమైన ఆధారమును అందిస్తుంది.

మొదటిగా, పౌలు పరిచర్యను గూర్చి లూకా ఇచ్చిన వివరణ క్రీ.శ. 64లో జరిగిన ఒక కీలకమైన సంఘటనను ప్రస్తావించలేదు. క్రీ.శ. 64లో, నీరో రోములో జరిగిన అగ్నిప్రమాదముకు క్రైస్తవులను నిందించి వారిని హింసించుట ఆరంభించాడు. లూకా అపొస్తలుల కార్యములు వ్రాసే సమయానికి ఈ ఘటన జరిగి ఉంటే ఇంత పెద్ద ఘటనను గూర్చి ప్రస్తావించకపోవడం చాలా వింతగా ఉంటుంది.

రెండవదిగా, నీరో సంఘమును హింసించుచున్న సమయములో, బహుశా క్రీ.శ. 65లో లేదా అటు తరువాత కొంతకాలానికి, పౌలు హతసాక్షి అయ్యాడని సాధారణంగా భావిస్తారు. అపొస్తలుల కార్యములు ఈ సంఘటన తరువాత వ్రాయబడియుంటే, పుస్తకములో ఒక ప్రాముఖ్యమైన పాత్ర కలిగిన పౌలు హతసాక్షి అగుటకు గూర్చి ఖచ్చితముగా ప్రస్తావించబడేది.

మూడవదిగా, క్రీ.శ. 70లో యెరూషలేములోని యూదుల దేవాలయము నాశనము చేయబడినప్పుడు, ఇది సంఘములోని యూదులు మరియు అన్యులకు మధ్య సంబంధములను ప్రభావితం చేసింది. అపొస్తలుల కార్యములు చాలా చోట్ల ఈ సంబంధాలను ఉద్ఘాటిస్తుంది. కాబట్టి, అపొస్తలుల కార్యములు దేవాలయ నాశనమును గూర్చి ఉపేక్షించే అవకాశం లేదు.

ఇటువంటి వాస్తవాల దృష్ట్యా, లూకా అపొస్తలుల కార్యములను క్రీ.శ. 60 నుండి 62 మధ్య రోములో జరిగిన పౌలు గృహ నిర్బంధము మరియు పరిచర్య సమయములో ముగించినట్లుగా చెప్పడం మంచిది, ఇవి పుస్తకములో నమోదు చేయబడిన చివరి చారిత్రిక వివరణలుగా ఉన్నాయి.

## వాస్తవిక శ్రోతలు

అపొస్తలుల కార్యములు మునుపటి కాలములో వ్రాయబడిందను అభిప్రాయమును మనస్సులో ఉంచుకొని, అపొస్తలుల కార్యముల చారిత్రిక సందర్భము యొక్క రెండవ లక్షణమును చూద్దాము: లూకా రచన యొక్క వాస్తవిక శ్రోతలు. లూకా అపొస్తలుల కార్యములను వ్రాసిన వాస్తవిక శ్రోతలను గూర్చిన అవగాహన ఆయన రచనను అర్థం చేసుకొనుటకు చాలా ఆవశ్యకమైనదిగా ఉంది.

అపొస్తలుల కార్యముల యొక్క వాస్తవిక శ్రోతలను రెండు దశల్లో పరిశీలిద్దాము. మొదటిగా, పుస్తకము ప్రత్యేకముగా థెయొఫిలాకు అంకితము చేయబడిన విషయమును చూద్దాము. మరియు రెండవదిగా, పుస్తకము విస్తృత శ్రోతలకు కూడా వర్తిస్తుందను సంభావ్యతను కూడా పరిశీలిద్దాము. లూకా యొక్క మొదటి పాఠకుడిగా థెయొఫిలాతో ఆరంభించుదము.

### థెయొఫిలా

లూకా యొక్క పరిచయ పలుకులు, థెయొఫిలా తన ప్రాపకుడు అని, తన రచన అంకితము చేయబడిన వ్యక్తి అని సూచిస్తాయి. మనము చూచినట్లుగా, లూకా 1:3 మరియు అపొస్తలుల కార్యములు 1:1లో, లూకా తన రచనను థెయొఫిలాకు అంకితము చేశాడు. దీనికి మించి, లూకా 1:3లో, లూకా థెయొఫిలాను ఘనతవహించిన థెయొఫిలా అని పిలచాడు. లూకా గౌరవార్థంగా "ఘనతవహించిన థెయొఫిలా" (లేదా గ్రీకులో *క్రటిస్టోస్*) అను పదసమూహాము ఉపయోగించాడు. ఈ పదము థెయొఫిలా ఒక సంపన్న ప్రాపకుడు అని అనేకులకు నమ్మకం కలిగించింది.

అయితే, లూకా మరియు థెయొఫిలాకు మధ్య సంబంధము కేవలము ఒక ప్రాపకునితో ఉండే సంబంధము కంటే మరింత సంక్లిష్టమైనది. లూకా సువార్త మరియు అపొస్తలుల కార్యములు చదువుటతో, థెయొఫిలా లూకా యొక్క విద్యార్థి అయ్యాడు. లూకా సువార్త యొక్క పరిచయ పలుకుల్లో లూకాతో థెయొఫిలా కలిగియున్న సంబంధమును మనం చూడవచ్చు.

లూకా 1:3-4లో ఈ మాటలు మనము చదువుతాము:

> గనుక నీకు ఉపదేశింపబడిన సంగతులు నిశ్చయముగా జరిగినవని నీవు తెలిసికొనుటకు వాటి నన్నిటిని మొదటనుండి తరచి పరిష్కారముగా తెలిసికొనియున్న నేనును నీ పేరట వాటినిగూర్చి వరుసగా రచించుట యుక్తమని యెంచితిని (లూకా 1:3-4).

మరియు ఈ వాక్యభాగము సూచిస్తున్నట్లుగా, ఒక విధముగా చెప్పాలంటే లూకా రచన థెయొఫిలాకు బోధించబడిన విషయాల యొక్క ఖచ్చితత్వమును ఆయనకు తెలియజేయడానికి వ్రాయబడింది. సులభంగా చెబితే, లూకా థెయొఫిలాను హెచ్చరించడానికి వ్రాశాడు.

థెయొఫిలా తన మొదటి పాఠకుడని లూకా స్పష్టంగా వ్రాయుట పరిశీలించిన తరువాత, మరింత విస్తృత కోణములో లూకా యొక్క వాస్తవిక శ్రోతలను పరిశీలన చేయుట సహాయకరముగా ఉంటుంది.



వీడియోలు, అధ్యయనమార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

### విస్తృత శ్రోతలు

మొదటి శతాబ్దపు సంఘము అపొస్తలుల కార్యములలో లూకా చర్చించిన అనేక సమస్యలతో పోరాడింది అని క్రొత్త నిబంధనలోని ఇతర వాక్యభాగాల్లో మనం చదువవచ్చు. యూదులు మరియు అన్యులైన విశ్వాసులకు మధ్య సంఘర్షణను, మరియు నాయకత్వము విషయంలో వివిధ అపొస్తలులకు బోధకులకు మధ్య విభేదాలను గూర్చి లూకా చరిత్ర నమోదు చేస్తుంది. అబద్ధ బోధకుల ద్వారా పరిచయము చేయబడిన సైద్ధాంతిక తప్పులను అతడు వ్రాసిన పుస్తకము చర్చిస్తుంది. అపొస్తలుల కార్యములు సంఘము మరియు పౌర ప్రభుత్వముకు మధ్య సంఘర్షణను కూడా చర్చిస్తుంది. స్త్రీలు మరియు బీదలు ఎదుర్కొనే సమస్యలను ఉద్ఘాటిస్తుంది. హింసలు, బాధలు మరియు నిర్బంధమును గూర్చి నమోదు చేస్తుంది. సంఘము దాని యొక్క ఆరంభ దశాబ్దాలలో ఈ విధమైన సమస్యలను ఎదుర్కొన్నది గనుక అపొస్తలుల కార్యములు ఈ విధమైన సైద్ధాంతిక, నైతిక మరియు ఆచరణాత్మక క్లిష్టతలను చర్చిస్తుంది.

లూకా అనేక విస్తృతమైన సమస్యలకు పరిష్కారముగా అపొస్తలుల కార్యములు వ్రాశాడు గనుక, అనేకమంది విశ్వాసులు తన పుస్తకమును చదవాలని ఆయన ఆశించినట్లుగా భావించుట మంచిది. థెయొఫిలాకు అదే విధముగా ఆదిమ సంఘము ఎదుర్కొనుచున్న అనేక సవాళ్లలో సహాయముకరముగా ఉండుటకు ఆయన దీనిని వ్రాశాడు.

## సాంఘిక సందర్భము

అపొస్తలుల కార్యములు యొక్క కాలము మరియు వాస్తవిక శ్రోతలను పరిశీలించాము గనుక, మూడవ విషయాన్ని చర్చించడానికి ఇప్పుడు సిద్ధముగా ఉన్నాము: లూకా రచన యొక్క సాధారణ సాంఘిక సందర్భము, అపొస్తలుల కార్యములు వ్రాయబడిన ప్రపంచము. లూకా దినాల్లో పనిచేస్తున్న సాంఘిక ఆచారాలను ఎంత అర్థము చేసుకుంటే, ఆయన పుస్తకములోని అనేక లక్షణాలను అవగాహన చేసుకోవడం అంత సులభంగా ఉంటుంది.

మొదటి శతాబ్దపు ఆదిమ సంఘములోని రెండు కేంద్రమైన లక్షణాలను పరిశీలిస్తూ అపొస్తలుల కార్యములు యొక్క సాంఘిక సందర్భమును చూద్దాము. మొదటిగా రోమా సామ్రాజ్యమును చూద్దాము.

### రోమా సామ్రాజ్యము

లూకా అపొస్తలుల కార్యములు వ్రాసిన నాటికి, రోమా సామ్రాజ్యము మధ్యధరా ప్రపంచమంతటిని జయించి, నియంత్రించి, నేటి బ్రిటన్, ఉత్తర ఆఫ్రికా మరియు ఆసియాలోని కొన్ని భాగాలలో విస్తరించింది. సంఘము యొక్క ఆరంభ దినాలలో, సామ్రాజ్యము ఇంకనూ అభివృద్ధి చెందుతూ ఉంది, మరియు మరింతమంది ప్రజలను మరియు భూభాగములను దాని అధికారములోకి చేర్చుకొనింది. ఆ క్రమములో, రోమా సామ్రాజ్యము దాని యొక్క రోమా విలువలు, లక్ష్యాలు మరియు నమ్మకాలతో సమాజములోని అన్ని కోణాలను లోతుగా ప్రభావితం చేసింది.



వీడియోలు, అధ్యయనమార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

నిస్సందేహంగా, జయించిన భూభాగములపై రోమా చూపించిన గొప్ప ప్రభావములు రాజకీయ మరియు ఆర్థిక సంబంధమైనవి. రోమా సామ్రాజ్యము యొక్క ముఖ్య రాజకీయ ఆందోళన ఏమనగా ప్రాంతీయ అధికారాలను బలవంతముగా నియంత్రించి శాంతిని మరియు నిజాయితీని నిర్ధారించడం.

జయించబడిన రాజ్యాలకు కొంత స్వయం ప్రతిపత్తి ఇవ్వబడింది, కాని స్థానిక ప్రభుత్వాలు పునర్నిర్మించబడి ఎల్లప్పుడు రోమా సోపానక్రమ ఆధీనములో ఉండేవి. ఉదాహరణకు, కైసరయ నుండి యూదా ప్రాంతమంతటిని పరిపాలించిన ఫేలిక్సు మరియు ఫేస్తు అనబడిన ఇద్దరు కైసరయ రోమా గవర్నర్లను అపొస్తలుల కార్యములు నమోదు చేస్తుంది. పన్నుల పర్యవేక్షణతో పాటుగా, రోమా సామ్రాజ్యములోని తమ ప్రాంతములో శాంతి మరియు క్రమమును కాపాడుకోవలసిన బాధ్యత కూడా వారి మీద ఉండేది.

ఈ సామ్రాజ్యం జయించిన రాజ్యాల్లోని జనాభాలో రోమా పౌరులను ఏకీకృతం చేస్తూ సాంస్కృతిక మరియు రాజకీయ ప్రభావం కూడా చూపించింది.

చాలాసార్లు, రోము క్రొత్తగా జయించిన భూభాగాల్లో పదవీవిరమణ పొందిన మిలటరీ వారికి కొంతభూమిని ఇచ్చింది. ఈ ఆచారము సామ్రాజ్యమంతటా నమ్మకమైన రోమా పౌరుల స్థావరాలను ఏర్పాటు చేసింది, మరియు అధికారిక మరియు సామాజిక సందర్భాల్లో రోము విలువలను మరియు కట్టుబాట్లను ప్రోత్సహించింది. ఇందుమూలముగా, అపొస్తలుల కార్యములు పదే పదే రోమా ప్రాంతపు ప్రజలను ప్రస్తావిస్తుంది. పెంతెకొస్తు నాటికి, "రోమా నుండి పరవాసులు" (యూదులు మరియు యూదులుగా మారినవారు) వచ్చినట్లు అపొస్తలుల కార్యములు 2:10-11లో మనము చదువుతాము. మరలా, అపొస్తలుల కార్యములు 10లో దేవునికి భయపడు రోమా శతాధిపతియైన కొర్నేలి ఉన్నాడు, అపొస్తలుల కార్యములలో ఈయన సువార్త ప్రకటించుటలో ప్రాముఖ్యమైన పాత్ర పోషించాడు.

దీనికి మించి, రోడ్లు, పెద్ద పెద్ద భవనాలు మరియు బహిరంగ సమావేశ స్థలాల వంటి రోమీయుల బహిరంగ కార్యకలాపాల ద్వారా స్థానిక సంస్కృతులు ప్రభావితం చేయబడ్డాయి. పౌలు మరియు ఇతరులు తమ పరిచర్య ప్రయత్నాలలో ఎంత సులభంగా ప్రయాణించగలిగారో రోమా పాలనలోని ఈ కోణము వివరిస్తుంది. అపొస్తలులు సువార్త ప్రకటించుటకు ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతముకు ప్రయాణించుచుండగా ఈ బహిరంగ వేదికలను ఉపయోగించారు.

ఆదిమ సంఘము పట్ల రోమా సామ్రాజ్యము యొక్క అతి ముఖ్యమైన లక్షణము ఏమనగా జయించిన ప్రజల మతాలపై దాని యొక్క ప్రభావం.

లూకా వ్రాసిన కాలములో, రోమా సామ్రాజ్యమంతటికి కేంద్రముగా ఒక వ్యక్తి నిలబడ్డాడు: కైసరు. చక్రవర్తి లేదా కైసరు తన ప్రజలకు లేదా రాజ్యానికి ప్రభువుగా మాత్రమే కాకుండా, ప్రజల *సొటెర్* లేదా రక్షకుడిగా ఉండేవాడు. రోమా ప్రచారం ప్రకారం, ప్రజలను శూన్యం మరియు అంధకారం నుండి విడిపించింది కైసరే. రోమా సామ్రాజ్యపు విస్తీర్ణత ఆయన అందించు భద్రతకు విస్తీర్ణతగా ప్రస్తుతించబడింది, ఇది ప్రజలను వారి స్థానిక రాజుల దౌర్జన్యం నుండి విడిపించి, ప్రతి ఒక్కరినీ రోము యొక్క దయగల పాలనలోకి తెచ్చింది.

అనేక ప్రదేశాల్లో, జయించిన ప్రజలు తమ సొంత మతపరమైన ఆచారాలను కొనసాగించడానికి అనుమతి పొందారు, కాని కైసరు ఆదిపత్యమును అదే విధముగా సాంప్రదాయ రోమా దేవతల ఆధిపత్యమును అంగీకరించాల్సిన అవసరత ఏర్పడింది. ఇప్పుడు, అనేక సందర్భాల్లో, మొదటి శతాబ్దపు క్రైస్తవులు మరియు

అనేకమంది యూదులు రోము ఆధీనములో ఉన్నారు, కాని నమ్మకమైన యూదులు మరియు క్రైస్తవులు రోమా మతము యొక్క ఆధిపత్యమును తిరస్కరించారు. రోమా సామ్రాజ్యము యూదుల విశ్వాసమును *రెలిజియో లిసిట* లేదా "చట్టబద్ధమైన మతము,"గా చేసింది మరియు ఇది రెండు వర్గాలను అణచివేసినప్పటికీ క్రైస్తవ విశ్వాసాన్ని సాధ్యమైనంత వరకు సహించింది.

రోము ప్రభుత్వమును, జనాభాను, ప్రజా పనులను మరియు మతమును నియంత్రించుచు, దాని యొక్క ప్రభావమును వ్యాప్తి చేయడానికి ప్రయత్నించింది.

రోమా సామ్రాజ్యముకు సంబంధించి అపొస్తలుల కార్యములు యొక్క సాంఘిక సందర్భమును ఇప్పటివరకు మనము చూశాము గనుక, లూకా వ్రాసిన మరొక క్లిష్టమైన సాంఘిక పరిస్థితిని పరిశీలన చేయుటకు సిద్ధముగా ఉన్నాము: అవిశ్వాసులైన యూదులు మరియు ఆదిమ క్రైస్తవ సంఘము.

## యూదులు

యూదులకు మరియు ఆదిమ సంఘముకు మధ్య ఉన్న సన్నిహిత సంబంధమును మొదటిగా చూద్దాము, అటు తరువాత వాటి యొక్క ప్రాథమిక భిన్నత్వాలను పరిశీలన చేద్దాము. ఈ రెండు వర్గాల మధ్య సంబంధమును చూచుటతో ఆరంభించుదాము.

ఆదిమ సంఘము యూదా జనాంగముతో ఒకే వారసత్వము పంచుకొనినది. స్పష్టముగా చెప్పబడినట్లే, యేసు మరియు అపొస్తలులు అందరు యూదులనియు, అదే విధముగా, సంఘములో మొదటిగా మారుమనస్సు పొందిన యూదులే ఉన్నారను విషయాన్ని ఈ ఆధునిక ప్రపంచములో మనము జ్ఞాపకం చేసుకోవాలి. కాబట్టి, ఆదిమ సంఘము యొక్క మనస్సులో, వాగ్దానము చేయబడిన యూదా మెస్సీయకు నమ్మకముగా ఉండుట అంటే యూదా మతముకు నమ్మకముగా ఉండుట అని చెప్పడంలో ఆశ్చర్యం లేదు.

అపొస్తలుల కార్యములు ప్రకారం, ఆదిమ సంఘములో అనేకులు దేవాలయపు ఆరాధనలో పాలుపొందేవారు, లేఖనాలు వినడానికి సమాజ మందిరాల్లో కూడుకొనేవారు, మరియు అనేక యూదుల ఆచారాలను మెచ్చుకొనేవారు. ఉదాహరణకు, అపొస్తలుల కార్యములు 13:32-33లో పౌలు మాటలు వినండి:

> దేవుడు యేసును లేపి, పితరులకు చేసిన వాగ్దానమును మన పిల్లలకు నెరవేర్చియున్నాడని మేమును మీకు సువార్త ప్రకటించుచున్నాము (అపొస్తలుల కార్యములు 13:32-33).

పౌలు మరియు ఆయనతో కూడా ప్రయాణము చేసినవారు సమాజ మందిరములో ఉన్న యూదులతో తమ్ముతాము గుర్తించుకున్నారు, పితరులను గూర్చి "మన పితరులు" అని మరియు క్రైస్తవులను మేము, మన పిల్లలు అని సంబోధించాడు.

అంతేకాక, ఆదిమ సంఘము మరియు యూదా సమాజము రెండూ కూడా ఒకే లేఖనమును ఆశ్రయించేవిగా ఉండినవి. అపొస్తలుల కార్యములలో, క్రైస్తవులు యూదా నేపథ్యాల్లో సువార్త ప్రకటించునప్పుడు తరచూ లేఖనాలను ఉపయోగించారు.

పౌలు క్రీస్తును గూర్చి యూదులకు ప్రకటించేడప్పుడు లేఖనాలను ఉపయోగించాడు అని అపొస్తలుల కార్యములు 17:1-3 నమోదు చేస్తుంది. అక్కడ లూకా మాట్లాడిన మాటలు వినండి:

> వారు థెస్సలొనీకకు వచ్చిరి, అక్కడ యూదుల సమాజ మందిరమొకటి యుండెను. గనుక పౌలు తన వాడుక చొప్పున సమాజపు వారి యొద్దకు వెళ్లి క్రీస్తు శ్రమపడి మృతులలోనుండి లేచుట ఆవశ్యకమనియు, నేను మీకు ప్రచురముచేయు యేసే క్రీస్తయియున్నాడనియు లేఖనములలోనుండి దృష్టాంతములనెత్తి విప్పి చెప్పుచు, వారితో మూడు విశ్రాంతి దినములు తర్కించుచుండెను (అపొస్తలుల కార్యములు 17:1-3).

అంతేకాక, క్రైస్తవ్యము మరియు యూదా మతము మధ్యనున్న లోతైన సంబంధము వలన యూదా అధిపతులకు మరియు ఆదిమ సంఘముకు మధ్య సంఘర్షణలు ఏర్పడ్డాయి.

అపొస్తలుల కార్యములు ప్రకారం, క్రీస్తు సువార్త ప్రకటించుటయందు ఆదిమ సంఘము చూపిన ధైర్యమును బట్టి యూదా అధికారులతో విభేదము యేర్పడింది. అయితే సాధ్యమైనంతవరకు, ఆదిమ సంఘము యూదా నాయకులను గుర్తించింది మరియు దేవుని ఆజ్ఞలను ధిక్కరించుమని ఆదేశించినప్పుడు మాత్రమే వారిని ప్రతిఘటించింది.

యూదా ప్రజలకు మరియు ఆదిమ సంఘముకు మధ్య లోతైన సంబంధము ఉన్నప్పటికి కూడా ప్రాథమిక భిన్నత్వాలు ఉన్నాయి.

మొదటిగా మరియు అత్యంత ప్రాథమికంగా, క్రైస్తవులు మరియు అవిశ్వాసులైన యూదులు యేసు వ్యక్తిత్వము మరియు కార్యము విషయములో విభేదించారు. యేసు మృతిని జయించిన మెస్సీయ అని, ఆయన తన సొంత పునరుత్థానము మొదలుకొని సృష్టియంతటిని పునరుద్ధరించువాడు అని సంఘము ప్రకటించింది. అయితే నేరస్తుడుగా సిలువవేయబడిన వాడు వాగ్దానం చేయబడిన మెస్సీయ అగుట అవిశ్వాసులైన యూదులకు అసాధ్యంగా అనిపించింది. ఈ వ్యత్యాసం క్రైస్తవులకు మరియు క్రైస్తవేతరులైన యూదులకు మధ్య విభేదము కలిగించింది.

రెండవదిగా, ఆదిమ సంఘము మరియు యూదా నాయకులు హెబ్రీ బైబిలు విషయములో సమ్మతించినప్పటికీ, హెబ్రీ లేఖనాల వ్యాఖ్యానంపై, మరి ప్రత్యేకముగా యేసు విషయంలో తీవ్రంగా వ్యతిరేకించారు. రానున్న మెస్సీయను గూర్చిన హెబ్రీ లేఖనాల ఆశలు యేసులో నెరవేర్చబడినవి అని ఆదిమ సంఘము నమ్మింది, కాని అవిశ్వాసులైన యూదులు మాత్రం దీనిని వ్యతిరేకించారు. యూదామతములోనే విస్తృతమైన అభిప్రాయాలు కలిగిన అనేక పార్టీలు ఉన్నాయి, అయితే వారిలో చాలామంది యేసు పాత నిబంధన మెస్సీయ వాగ్దానాలను నెరవేర్చాడనే అభిప్రాయాన్ని అంగీకరించుట అసాధ్యంగా భావించారు.

మూడవదిగా, మొదటి శతాబ్దపు ఆదిమ సంఘము మరియు యూదులు అన్యులను దృష్టించు విషయంలో విభేదించారు. ఎక్కువగా, యూదులు అన్యులతో సాంగత్యం చేసేవారు కాదు. మరో ప్రక్క, సున్నతిలేని అన్యులు యూదా మతము యొక్క నమ్మకాలకు మరియు నైతిక బోధలకు ఆకర్షితులైయ్యారు



వీడియోలు, అధ్యయనమార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

మరియు వీరు దేవునికి-భయపడువారుగా పిలువబడ్డారు. ఇతర అన్యుల కంటే ఈ దేవునికి-భయపడువారిని సమాజములో ఎక్కువగా గౌరవించేవారు, కాని వీరు యూదా సమాజములో పరిపూర్ణ సభ్యులు కారు. అన్యులు యూదా మతాన్ని స్వీకరించేవారు, అయితే ఈ ప్రక్రియలో బాప్తిస్మము, సున్నతి మరియు యూదుల సాంప్రదాయములను ఆచరించవలసియుండేది.

ఆరంభ యూదా క్రైస్తవులు అన్యులను ఈ విధంగానే దృష్టించినప్పటికీ, అయితే క్రీస్తును అనుసరించే క్రైస్తవులకు క్రైస్తవ సంఘములో పూర్తి స్థాయి ఇవ్వబడుతుందని క్రమంగా అర్థం చేసుకున్నారు. పరిశుద్ధాత్మ ప్రత్యక్షతా వెలుగులో, క్రైస్తవ సంఘంలో సభ్యత్వం పొందాలంటే క్రీస్తుయందు విశ్వాసముంచి, ఒప్పుకొని మారుమనస్సు పొందితే సరిపోతుందని ఆదిమ సంఘము నిర్ణయించింది. కాబట్టి, యూదులకు మరియు అన్యులకు క్రీస్తు యొక్క సార్వత్రిక ప్రభుత్వమును గూర్చిన సువార్త ప్రకటించుట ఒక అలవాటుగా మార్చుకున్నారు, సంఘము పెరుగుతున్న కొద్దీ ఇరు వర్గాల తాలంతులను మరియు పరిచర్యను అంగీకరించారు. పాత నిబంధన గ్రంథములో ఆయన తన ప్రజలకు అందించిన రాజ్యపు నిరీక్షణను నెరవేర్చడానికి దేవుడు అన్యులను ఉపయోగించుకున్నాడు అని వారు అర్థం చేసుకున్నారు. ఇది అవిశ్వాసులైన యూదులకు మరియు ఆది క్రైస్తవులకు మధ్య అనేక విభేదాలకు దారితీసింది.

మనము అపొస్తలుల కార్యములను అధ్యయనము చేయుచుండగా, లూకా వ్రాసిన కాలము, వాస్తవిక శ్రోతలు మరియు సాంఘిక సందర్భము గూర్చి కొంత వివరణ పొందుట సహాయకరముగా ఉంటుంది. లూకా చర్చించిన సమస్యలను, ఆయన ఇచ్చిన పరిష్కారాలను అర్థం చేసుకొని వాటిని మన అనుదిన జీవితాల్లో అనువర్తించుకోడానికి మనము మరింత సిద్ధపడతాము.

## వేదాంత నేపథ్యము

ఇప్పటివరకు మనము అపొస్తలుల కార్యముల యొక్క గ్రంథకర్తృత్వమును మరియు చారిత్రిక సందర్భమును చూశాము, ఈ పాఠములో మన మూడవ ప్రధాన అంశమైన అపొస్తలుల కార్యముల వేదాంత నేపథ్యమును విశదీకరించుటకు ఇప్పుడు సిద్ధముగా ఉన్నాము.

మనము అపొస్తలుల కార్యములు పుస్తకము చదువుచుండగా, అనేక వేదాంత ప్రశ్నలు మనస్సుకు వస్తాయి. లూకా తన వేదాంత దృక్కోణాలను ఎక్కడ నేర్చుకున్నాడు? తన పుస్తకములో ఏమి ఉంచాలో మరియు ఏమి తీసివేయాలో ఎలా నిర్ణయించాడు? తన రచనను ఏ విధమైన సూత్రాలు మార్గనిర్దేశం చేశాయి? మంచిది, వీటికి సమాధానం లూకా యొక్క వేదాంత నేపథ్యములో కనిపిస్తుంది.

అపొస్తలుల కార్యములు వేదాంత నేపథ్యముపై మన చర్చ మూడు భాగములుగా విభజించబడుతుంది. మొదటిగా, పాత నిబంధనలో లూకా వేదాంతము యొక్క పునాదులను చూద్దాము. రెండవదిగా, మెస్సీయత్వ దేవుని రాజ్యముపై తాను కలిగియుండిన నమ్మకముల ద్వారా తన వేదాంతశాస్త్రం ఏ విధముగా ప్రభావితమైనదో చూద్దాము. మరియు మూడవదిగా, లూకా రచనలలోని మొదట

సంపుటియైన, లూకా సువార్త, అపొస్తలుల కార్యములు సందేశమును అర్థము చేసుకొనుటలో ఎలా సహాయపడుతుందో చూద్దాము. అపొస్తలుల కార్యములు పుస్తకపు పాత నిబంధన పునాదులతో ఆరంభించుదము.

## పాత నిబంధన

లూకా రచనను పాత నిబంధన గ్రంథము కనీసము రెండు విధాలుగా ప్రభావితం చేసింది. మొదటిగా, చరిత్ర యెడల పాత నిబంధన దృక్కోణము లూకాను సాధారణంగా ప్రభావితం చేసింది. మరియు రెండవదిగా, ఇశ్రాయేలు చరిత్ర యెడల పాత నిబంధన దృక్కోణము ఆయనను ప్రత్యేకముగా ప్రభావితం చేసింది. చరిత్ర యెడల పాత నిబంధన దృక్కోణము లూకా వేదాంతమును ఎలా ప్రభావితం చేసిందో మొదట చూద్దాము.

### చరిత్ర

17వ శతాబ్దపు క్రైస్తవ తత్వవేత్తయైన బ్లెయిసే పస్కల్, తన గొప్ప రచనయైన పెన్సీస్ లో చరిత్రయంతటిలో మానవుడు గుర్తించిన మూడు గొప్ప సత్యాలను గుర్తించాడు. మొదటిగా, దేవుడు అన్నిటిని మంచిగా చేశాడు గనుక ఆయన సృష్టి యొక్క మహిమను మరియు అందమును, విశ్వం అంతటా వ్యాపించిన అద్భుతమును అతడు సూచించాడు. రెండవదిగా, సృష్టి యొక్క ఆరంభ కీర్తికి మరియు ప్రస్తుత దురవస్థ, దుర్నీతికి మధ్య ఉన్న సంఘర్షణను గూర్చి మాట్లాడాడు. మరియు మూడవదిగా, విమోచన అనగా ఈ సంఘర్షణకు పరిష్కారం ఉంటుందను నిరీక్షణను గూర్చి పస్కల్ మాట్లాడాడు.

పస్కల్ అధ్యయనం పాత నిబంధన ప్రపంచ చరిత్రను మూడు ప్రధాన భాగాలుగా విభజిస్తుందను దానితో సమాంతరంగా ఉంది: సృష్టి, పాపములో పడిపోవుట మరియు విమోచన. మరియు అపొస్తలుల కార్యములలో, చరిత్రపై ఈ త్రికోణమును ప్రతిబింబించు రీతిలో లూకా ఆదిమ సంఘము గురించి వ్రాశాడు.

సృష్టి కాలమును గమనించండి. ఆదికాండము 1లో, ప్రపంచము పరలోక రాజ్యము యొక్క విస్తీర్ణతగా ఉండాలని దేవుడు సిద్ధపరచాడు. ఆయన విశ్వమును క్రమపరచాడు; ఏదెనులో పరదైసును రూపించాడు; ఆ పరదైసులో తన రాజరిక రూపమైన మానవులను పెట్టాడు; ఏదెను మొదలుకొని భూదిగంతముల వరకు భూమిని నింపి యేలుమని ఆజ్ఞాపించాడు. క్లుప్తంగా, దేవుడు ఆయన రాజ్యాభివృద్ధి కొరకు భూమిపై వేదికను ఏర్పాటు చేశాడు.

అపొస్తలుల కార్యములలో ఈ పాత నిబంధన ముఖ్య ఆలోచన పట్ల లూకా అవగాహన అనేకచోట్ల కనిపిస్తుంది. ఉదాహరణకు, 4:24-30లో, సృష్టి అనేది భూమిపై దేవుని యొక్క రాజ్యాధిపత్యముకు రుజువు అని పేతురు యోహానులు మాట్లాడారు. 14:15-17లో, సృష్టి అనేది రాజ్యాలపై దేవుని యొక్క పాలనకు ఆధారము అని పౌలు మరియు బర్నబా మాట్లాడారు. 7:49లో, దేవుడు ఆయన పాదపీఠముగా ఉండుటకు లోకమును సృజించాడని స్తెఫను చెప్పాడు. అపొస్తలుల కార్యములు 17:24-27లో, ఏథెన్సులో పౌలు మాట్లాడిన మాటలు వినండి:

> జగత్తును అందలి సమస్తమును నిర్మించిన దేవుడు తానే ఆకాశమునకును భూమికిని ప్రభువైయున్నందున... మరియు యావద్భూమిమీద కాపుర ముండుటకు ఆయన యొకనినుండి ప్రతి జాతిమనుష్యులను సృష్టించి... తన్ను వెదకునిమిత్తము నిర్ణయకాలమును వారి నివాసస్థలముయొక్క పొలిమేరలను ఏర్పరచెను. ఆయన మనలో ఎవనికిని దూరముగా ఉండువాడు కాడు (అపొస్తలుల కార్యములు 17:24-27).

ఈ వాక్యభాగం ప్రకారం, పౌలు సువార్త పరిచర్య యొక్క నేపథ్యం సృష్టితో ఆరంభమైంది. జగత్తును అందలి సమస్తమును నిర్మించిన దేవుడు తానే ప్రభువైయున్నాడు. మనుష్యులు ఆయనను తడవులాడి, వెదకి కనుగొను నిమిత్తము ఆయన లోకమును ఏర్పరచాడు. పౌలు చేసిన సువార్త పరిచర్య దేవుడు సృష్టిలో స్థిరపరచిన ఆయన ఉద్దేశాల నుండి వెలువడింది. ఈ వివరాలను పుస్తకములో చేర్చుట ద్వారా, సృష్టి అను అంశము ఆదిమ సంఘము యెడల ఆయనకున్న అవగాహనకు చాలా ప్రాముఖ్యమైనదని లూకా సూచించాడు.

అదే విధముగా, మానవులు పాపములో పడిపోవుటను గూర్చి లూకా కలిగియుండిన అవగాహన కూడా అపొస్తలుల కార్యములలో కనిపిస్తుంది. మనకు తెలిసినట్లుగానే, దేవుడు మానవులను సృజించిన తరువాత ఆదాము హవ్వలు ఆయన మీద తిరుగుబాటు చేశారని ఆదికాండము 3 బోధిస్తుంది. మరియు దీని ప్రభావం చాలా తీవ్రంగా ఉంది. పాత నిబంధన ప్రకారం, ప్రపంచములో మానవులకు కేంద్ర స్థానము ఉంది గనుక వారి పాపము మానవులందరికీ మరణమును తెచ్చింది మరియు సృష్టియంతటిని భ్రష్టుపట్టించింది.

పాపము యొక్క దురవస్థను గూర్చి లూకా అపొస్తలుల కార్యములంతటిలోనూ వ్రాశాడు. అపొస్తలుల కార్యములు 2:38 మరియు 3:19లో పేతురు చేసిన ప్రసంగములో, 5:29-32లో మహాసభ యెదుట అపొస్తలుల సమాధానములో, 20:18-35లో ఎఫెసీ పెద్దలతో మాట్లాడిన పౌలు మాటల్లో, మరియు 26:20లో రాజైన అగ్రిప్ప యెదుట పౌలు ప్రసంగములో ఈ పతనము గూర్చి మనము చదువుతాము.

సృష్టిలో ప్రతిదీ – భౌతిక ప్రపంచము, మన ఆర్థిక ఆకృతి, మన రాజకీయ వ్యవస్థ, మరియు సంఘము కూడా – మానవుల పాపము వలన మూల్గుతుంది.

సంతోషంగా, సృష్టి మరియు పతనమును గూర్చిన పాత నిబంధన బోధనను విశ్వసించడమేగాక విమోచనను గూర్చిన పాత నిబంధన బోధనను కూడా ఆయన విశ్వసించాడని అపొస్తలుల కార్యములలో లూకా చరిత్ర సూచిస్తుంది. పాపం మానవాళిని మరియు సృష్టిని భ్రష్టుపట్టించినప్పటికీ, దేవుడు లోకమును నిరీక్షణ లేనిదిగా విడిచిపెట్టలేదని లూకాకు తెలుసు.

పాపము లోకములో ప్రవేశించినది మొదలుకొని దేవుడు ప్రజలను పాపము నుండి రక్షిస్తున్నాడని లేదా విమోచిస్తున్నాడని పాత నిబంధన బోధిస్తుంది. దీనికి మించి, ఈ సృష్టి నుండి పాపము మరియు దాని యొక్క శాపము పూర్తిగా తొలగిపోయే దినము గూర్చి కూడా పాత నిబంధన ప్రవక్తలు బోధించారు. లూకా అపొస్తలుల కార్యములు వ్రాస్తుండగా, ఈ విమోచన కార్యము క్రీస్తు రక్షణ కార్యములో లోకముకు వచ్చినదను విశ్వాసమును ఆయన చాలాసార్లు వ్యక్తపరచాడు. ఈ అంశము అపొస్తలుల కార్యములంతటా కనిపిస్తుంది.



వీడియోలు, అధ్యయనమార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

కొన్నింటిని పేర్కొనాలంటే, విమోచనను గూర్చిన ఈ అంశాలను మనము ఈ క్రింది వచనాలలో చూస్తాము: 2:21-40లో పేతురు ప్రసంగములో; 5:29-32లో మహా సభ యెదుట అపొస్తలుల సమాధానములో; 11:14లో కొర్నేలితో దూత మాట్లాడిన మాటల్లో; 13:23లో పిసిదియలోనున్న అంతియొకయలో సమాజ మందిరములో పౌలు చేసిన ప్రసంగములో; 15:7-11లో యెరూషలేము మహాసభలో పేతురు వాదనలో, మరియు 16:30-31లో ఫిలిప్పీ చెరసాల నాయకుడితో పౌలు మరియు సీల మాట్లాడిన మాటల్లో కనిపిస్తుంది.

మనము అపొస్తలుల కార్యములు చదువుచుండగా, లూకా ఈ పుస్తకము వ్రాస్తున్నప్పుడు ప్రపంచ చరిత్ర యొక్క పాత నిబంధన దృక్పథముతో బహుగా ప్రభావితమయ్యాడని ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. ఇందుమూలముగానే, సృష్టి మొదలుకొని, మానవులు పాపములో పడిపోవుట, క్రీస్తులో విమోచన వరకు జరిగిన క్షణాలను ప్రతిబింబించు రీతిలో ఆదిమ శతాబ్దపు సంఘటనలను ఆయన నమోదు చేశాడు.

ఇప్పటివరకు మనము పాత నిబంధన చరిత్రను చూశాము గనుక ఇప్పుడు ఇశ్రాయేలు చరిత్రను ప్రత్యేకముగా చూచుటకు, మరియు అపొస్తలుల కార్యములలో లూకా నమోదు చేసిన విషయాలు ఈ ప్రత్యేక జనాంగము యొక్క చరిత్రపై ఆధారితమైన విధానాన్ని చూచుటకు సిద్ధముగా ఉన్నాము.

## ఇశ్రాయేలు

లూకా అపొస్తలుల కార్యములు వ్రాయుచుండగా ఇశ్రాయేలు చరిత్ర మీద ఆధారపడ్డాడు అని చెప్పడానికి అనేక మార్గాలు ఉన్నాయి. ఉదాహరణ కొరకు, ఇశ్రాయేలు చరిత్రలోని మూడు సంఘటనలకే మన చర్చను పరిమితం చేద్దాము: దేవుడు అబ్రాహామును ఎన్నుకొనుట, మోషే ఆధ్వర్యంలో నిర్గమము, మరియు దావీదు సామ్రాజ్య స్థాపన. మొదటిగా, దేవుడు అబ్రాహామును ఏర్పాటు చేసిన సంఘటన లూకా చరిత్రను ఎలా ప్రభావితం చేసిందో చూద్దాము.

ఆదికాండము 12:1-3 దేవుడు అబ్రాహామును ఒక ప్రత్యేక జనముకు తండ్రిగా నియమించిన సంఘటనను నివేదిస్తుంది. అక్కడ మనము ఈ మాటలను చదువుతాము:

> **యెహోవా – "నీవు లేచి నీ దేశమునుండియు నీ బంధువుల యొద్దనుండియు నీ తండ్రి యింటినుండియు బయలుదేరి నేను నీకు చూపించు దేశమునకు వెళ్లుము. నిన్ను గొప్ప జనముగా చేసి నిన్ను ఆశీర్వదించి నీ నామమును గొప్ప చేయుదును, నీవు ఆశీర్వాదముగా నుందువు. నిన్ను ఆశీర్వదించువారిని ఆశీర్వదించెదను; నిన్ను దూషించువాని శపించెదను; భూమియొక్క సమస్తవంశములు నీయందు ఆశీర్వదించబడునని అబ్రాముతో అనెను" (ఆదికాండము 12:1-3).**

ఈ వచనాల ప్రకారం, రెండు ప్రధాన ఉద్దేశాల కొరకు దేవుడు అబ్రాహామును వాగ్దాన దేశముకు వెళ్లుమని చెప్పాడు.

ఒకప్రక్క, అబ్రాహాము గొప్ప రాజ్యానికి తండ్రిగా ఉంటాడు, కీర్తి పొందుతాడు, మరియు ఆత్మీయ భౌతిక ఆశీర్వాదాలు పొందుతాడు. అబ్రాహాము మరియు ఆయన వారసులకు దేవుడు వాగ్దానము చేసిన

ఆశీర్వాదాలు పతనమైన ఈ ప్రపంచములో కూడా దేవుని రక్షణలో నిరీక్షణ ఉందని చెప్పడానికి సంకేతాలుగా ఉన్నాయి.

అయితే మరోప్రక్క, దేవుని పిలుపు కేవలము అబ్రాహాము మరియు ఆయన వారసులు పొందుకునే దానికంటే మించినదిగా ఉంది. అబ్రాహాము ద్వారా, భూమియొక్క సమస్త వంశములు ఆశీర్వదించబడతాయి. అబ్రాహాము మరియు ఆయన వారసులు భూమియొక్క సమస్త వంశములు పొందుకొనే దైవాశీర్వాదాలకు మార్గంగా ఉంటారు.

దేవుడు అబ్రాహామును ఎన్నుకొనుటలో గల ఈ రెండు ఉద్దేశాలు అపొస్తలుల కార్యములలో లూకా ఆలోచనను ప్రభావితం చేశాయి. ఒకప్రక్క, క్రీస్తులో రక్షణాశీర్వాదము పితరునికి వాగ్దానము చేయబడిన దేవుని ఆశీర్వాదముల నెరవేర్పుగా అబ్రాహాము వారసులైన యూదులకు ఏ విధముగా వచ్చిందో లూకా తరచుగా నివేదించాడు.

అయితే మరోప్రక్క, యూదా క్రైస్తవులు అన్యులకు సువార్తను ఎలా తెచ్చారో కూడా లూకా ఉద్ఘాటించాడు. అపొస్తలుల కార్యములలో పదే పదే, ఫిలిప్పు, పేతురు, పౌలు మరియు బర్నబా వంటి యూదులు అన్య ప్రపంచానికి సువార్తను ఏ విధముగా తీసుకువెళ్లారో లూకా నివేదించాడు. ఇది కూడా దేవుడు అబ్రాహాముతో చేసిన వాగ్దానముకు నెరవేర్పుగా ఉంది.

రెండవదిగా, మోషే మరియు ఆదిమ సంఘము మధ్య ఉన్న సంబంధముపై లూకా అవగాహనను అపొస్తలుల కార్యములలో లూకా యొక్క దృక్పథం తెలియజేస్తుంది. దేవుడు నియమించిన విమోచకునిగా, మోషే ఇశ్రాయేలును ఐగుప్తు బానిసత్వం నుండి విడిపించాడు, దేవుని ధర్మశాస్త్రమును ఇచ్చాడు, మరియు ధర్మశాస్త్రముకు విధేయత చూపించాలని చెప్పాడు. మరియు అదే ధర్మశాస్త్రములో, పాపమనే బానిసత్వం నుండి తన ప్రజలను విమోచించుటకు దేవుడు తనలాటి మరొక ప్రవక్తను పంపుతాడని మోషే ప్రవచించాడు. మరియు అపొస్తలుల కార్యములలో సూచించబడినట్లుగా, మోషే వంటి ఈ ప్రవక్త యేసుగా వచ్చాడు. లూకా అపొస్తలుల కార్యములు 7:37-39లో నమోదు చేసిన స్తెఫను మాటలు వినండి:

> నావంటి యొక ప్రవక్తను దేవుడు మీ సహోదరులలో మీకు పుట్టించును అని ఇశ్రాయేలీయులతో చెప్పిన మోషే యితడే. సీనాయి పర్వతముమీద తనతో మాటలాడిన దేవదూతతోను మన పితరులతోను అరణ్యములోని సంఘమందు ఉండి మనకిచ్చుటకు జీవవాక్యములను తీసికొనినవాడితడే. ఇతనికి మన పితరులు లోబడనొల్లక యితనిని త్రోసివేసి, తమ హృదయములలో ఐగుప్తునకు పోగోరిన వారైరి (అపొస్తలుల కార్యములు 7:37-39).

స్తెఫను దృక్కోణములో, మోషే ప్రవచించిన ప్రవక్త యేసు. కాబట్టి, యేసును తిరస్కరించడమంటే ప్రాచీన ఇశ్రాయేలీయులు చేసినట్లుగా మోషేను మరియు ధర్మశాస్త్రమును తిరస్కరించినట్లే. మోషే మరియు ధర్మశాస్త్రముకు విధేయులగుట అనగా క్రీస్తును హత్తుకొనుటయే.

అపొస్తలుల కార్యములు 28:23లో యూదా నాయకులతో పౌలు మాట్లాడిన మాటలను లూకా ఏ విధముగా సంగ్రహించాడో చూడండి:



వీడియోలు, అధ్యయనమార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

> ఉదయమునుండి సాయం కాలమువరకు అతడు దేవుని రాజ్యమునుగూర్చి పూర్తిగా సాక్ష్యమిచ్చుచు, మోషే ధర్మశాస్త్రములో నుండియు ప్రవక్తలలోనుండియు సంగతులెత్తి యేసునుగూర్చి వివరముగా బోధించుచు వారిని ఒప్పించుచుండెను (అపొస్తలుల కార్యములు 28:23).

పౌలు మరియు ఆదిమ సంఘముకు, మోషే మరియు ధర్మశాస్త్రమును అంగీకరించుట క్రీస్తుయందు విశ్వాసముకు పునాది. మరియు ఈ నమ్మకము అపొస్తలుల కార్యములలో లూకా వ్రాసిన మాటలను ప్రభావితం చేసింది.

మూడవదిగా, పాత నిబంధనలోని దావీదు సామ్రాజ్యం లూకాను ప్రభావితం చేసింది. ఇశ్రాయేలును పాలించు శాశ్వతమైన దావీదు సామ్రాజ్యమును నియమించుట అను అంశము కాకుండా ఏ ఇతర పాత నిబంధన అంశము కూడా లూకాకు అతి ముఖ్యముగా అనిపించలేదు అని భావించుట కష్టమేమీ కాదు.

పాత నిబంధన గ్రంథములో ఇశ్రాయేలు ఒక గొప్ప రాజ్యముగా ఎదుగుచుండగా, ఆయన ప్రజలను చిరకాలము నడిపించుటకు దేవుడు దావీదు కుటుంబమును ఏర్పాటు చేసుకున్నాడు. కాని దేవుని రాజ్యము దావీదు కుటుంబము ద్వారా ఇశ్రాయేలు నుండి భూదిగంతముల వరకు వ్యాపించు దినము కొరకు పాత నిబంధన వేచి చూసింది.

కీర్తనలు 72:8, 17లో మనము ఈ విధముగా చదువుతాము:

> సముద్రమునుండి సముద్రమువరకు యూఫ్రటీసునది మొదలుకొని భూదిగంతములవరకు అతడు రాజ్యము చేయును... అతనినిబట్టి మనుష్యులు దీవింపబడుదురు అన్యజనులందరును అతడు ధన్యుడని చెప్పుకొందురు (కీర్తనలు 72:8, 17).

ఈ వచనాలు తెలియజేయుచున్నట్లుగా, ఆయన వారసుడైన దావీదు ద్వారా అబ్రాహాము ప్రపంచానికి ఆశీర్వాదముగా ఉంటాడు. అయితే దావీదు దీనిని సొంతముగా చేయలేడు. కాబట్టి, దయగల, శాంతియుత పాలనను యావత్ ప్రపంచానికి అందించడానికి ఆయన వారసులలో ఒకడు రాజు అవుతాడు.

అపొస్తలుల కార్యములలో, దావీదు కుటుంబముపై ఈ నిరీక్షణ ద్వారా లూకా లోతుగా ప్రభావితుడయ్యాడు. యేసు దావీదు కుమారుడు, అనగా సంఘము ద్వారా యెరూషలేము మొదలుకొని భూదిగంతముల వరకు దేవుని రాజ్యాన్ని విస్తరించు రాజు అని ఆయన అర్థం చేసుకున్నాడు.

ఉదాహరణకు, అపొస్తలుల కార్యములు 15:14-18లో యెరూషలేము మహాసభలో యాకోబు మాటలు వినండి:

> అన్యజనులలోనుండి దేవుడు తన నామముకొరకు ఒక జనమును ఏర్పరచుకొనుటకు వారిని ఏలాగు మొదట కటాక్షించెనో సుమెయోను వివరించి యున్నాడు. ఇందుకు ప్రవక్తల వాక్యములు సరిపడియున్నవి; ఎట్లనగా "ఆ తరువాత నేను తిరిగి వచ్చెదను; మనుష్యులలో కడమవారును నా నామము ఎవరికి పెట్టబడెనో ఆ సమస్తమైన

> అన్యజనులును ప్రభువును వెదకునట్లు పడిపోయిన దావీదు గుడారమును తిరిగి కట్టెదను దాని పాడైనవాటిని తిరిగి కట్టి దానిని నిలువబెట్టెదనని అనాదికాలమునుండి ఈ సంగతులను తెలియపరచిన ప్రభువు సెలవిచ్చుచున్నాడు" అని వ్రాయబడియున్నది (అపొస్తలుల కార్యములు 15:14-18).

ఇక్కడ యాకోబు ఆమోసు 9:11-12 సూచిస్తున్నాడు, ఇక్కడ దేవుడు దావీదు గుడారమును మరల కట్టి, ఆయన పాలనను అన్యజనులందరికి విస్తరిస్తాడని ఆమోసు ప్రవచించాడని చెప్పబడింది. ఆయన ఇక్కడ సూచించినట్లుగా, అన్యజనులలో సువార్త ప్రకటన పాత నిబంధన నిరీక్షణకు నెరవేర్పు అని యాకోబు నమ్మాడు.

యేసును అబ్రాహాము వాగ్దానములకు వారసుడుగా, మోషే వంటి ప్రవక్తగా, మరియు చివరి దావీదు వంశపు రాజుగా తన పాఠకులు గుర్తించాలని లూకా ఆశించాడు. యేసు తన సింహాసనము మీదికి ఆరోహణమయ్యాడు మరియు సువార్త ప్రకటన మరియు సంఘ అభివృద్ధి ద్వారా, పాత నిబంధన ప్రవచించిన విధంగా రక్షణ రాజ్యమును యెరూషలేము నుండి భూదిగంతముల వరకు విస్తరింపజేయుట ద్వారా లోకమును జయించాడు.

## దేవుని రాజ్యము

ఇప్పటి వరకు లూకా పాత నిబంధన మీద ఆధారపడ్డాడు అని మనము చూశాము గనుక, ఇప్పుడు మెస్సీయత్వ దేవుని రాజ్యము అపొస్తలుల కార్యముల వేదాంత నేపథ్యముకు ఏ విధముగా సహాయపడిందో చూచుటకు సిద్ధముగా ఉన్నాము.

దేవుని రాజ్యముపై మన చర్చ మూడు భాగములుగా విభజించబడుతుంది. మొదటిగా, మొదటి శతాబ్దములో ప్రబలితమైన యూదుల మెస్సీయత్వ వేదాంతమును చూద్దాము. రెండవదిగా, బాప్తిస్మమిచ్చు యోహాను వేదాంతమును ఉద్ఘాటించుదము. మరియు మూడవదిగా, ఈ అభిప్రాయాలను లూకా ఆమోదించిన క్రైస్తవ మెస్సీయత్వ వేదాంతముతో సరిపోల్చి చూద్దాము. యూదుల వేదాంత దృష్టికోణములతో ఆరంభించుదాము.

### యూదుల వేదాంతము

క్రీ.శ. ఐదవ శతాబ్దములో పాత నిబంధన చివరి పుస్తకాలు వ్రాయబడిన తరువాత ఇశ్రాయేలు ఆత్మీయ అంధకార యుగములోకి ప్రవేశించింది. వందల సంవత్సరాలుగా, ఇశ్రాయేలీయులు అనేకులు వాగ్దాన దేశము వెలుపల నివాసము చేశారు, మరియు దేశములో నివాసము చేసిన వారు అన్య పాలకుల దౌర్జన్యానికి గురయ్యారు. మొదటిగా బబులోనీయులు, తదుపరి మాదీయులు, అటు తరువాత పారసీకులు, గ్రేకులు చివరిగా రోమీయులు. ఈ సుదీర్ఘ బాధా చరిత్ర ఫలితంగా, ఇశ్రాయేలును విమోచించుటకు దేవుడు మెస్సీయత్వ విమోచకుడిని పంపుతాడను నిరీక్షణ యూదా వేదాంతము యొక్క అత్యంత మూలాంశాలలో ఒకటిగా మారింది.

యూదా మెస్సీయత్వ నిరీక్షణలు వివిధ రూపములు తీసుకున్నాయి. ఉదాహరణకు, రోమా అధికారులకు వ్యతిరేకముగా తిరుగుబాటు చేయుట ద్వారా దేవుడు మెస్సీయ దినమందు ప్రవేశించుటను కోరాడని జిలేతులు విశ్వసించారు. దేవుడు ఆయన శత్రువులను నాశనము చేసి, ప్రజలను విడిపించుటకు అతీంద్రియంగా జోక్యం చేసుకుంటాడని వివిధ అపొకలిప్టిక్ సమూహాలు నమ్మాయి. ఇశ్రాయేలు ధర్మశాస్త్రమును గైకొనేవరకు దేవుడు జోక్యం చేసుకోడని విశ్వసించు పరిసయ్యులు మరియు సద్దూకయ్యులు వంటి నామిస్టు కూడా ఉన్నారు. అపొస్తలుల కార్యములలో వివిధ చోట్ల, మెస్సీయ రాజ్యము పట్ల క్రైస్తవులకు ఉన్న దృక్పథమును అనేకమంది యూదులు తిరస్కరించారని లూకా చెప్పాడు.

మెస్సీయ పట్ల యూదులకు వివిధ రకాలైన నమ్మకాలు ఉన్నప్పటికీ, బాప్తిస్మమిచ్చు యోహాను పరిచర్య ద్వారా యూదా వేదాంతములో ఒక ప్రాముఖ్యమైన మార్పు జరుగుటను లూకా గమనించాడు.

## బాప్తిస్మమిచ్చు యోహాను

బాప్తిస్మమిచ్చు యోహాను నిజమైన మారుమనస్సును గూర్చి ప్రజలకు పిలుపునిచ్చాడని, దేవుని రాజ్యమును మెస్సీయ భువికి తెస్తాడను సువార్తను ప్రకటించాడని లూకా సువార్త మరియు అపొస్తలుల కార్యములు రెండూ సూచిస్తాయి. దీనికి మించి, యోహాను యేసును మెస్సీయగా గుర్తించాడు. లూకా 3:16-17లో బాప్తిస్మమిచ్చు యోహాను మాటలు వినండి:

> యోహాను – "నేను నీళ్లలో మీకు బాప్తిస్మమిచ్చుచున్నాను; అయితే నాకంటె శక్తిమంతుడొకడు వచ్చుచున్నాడు; ఆయన చెప్పుల వారును విప్పుటకు నేను పాత్రుడను కాను; ఆయన పరిశుద్ధాత్మలోను అగ్నితోను మీకు బాప్తిస్మమిచ్చును; ఆయన చేట ఆయన చేతిలోనున్నది; ఆయన తన కళ్లమును బాగుగా శుభ్రముచేసి, తన కొట్టులో గోధుమలుపోసి, ఆరని అగ్నితో పొట్టు కాల్చి వేయునని అందరితో చెప్పెను" (లూకా 3:16-17).

తీర్పుతో సహా పరిశుద్ధాత్మ యొక్క ఆశీర్వాదమును మరియు శుద్ధీకరణను మెస్సీయ తీసుకువస్తాడని యోహాను ఇక్కడ ప్రకటించాడు. అయితే, మెస్సీయ ఈ పనిని ఒకేసారి చేస్తాడు అని తప్పుగా అర్థం చేసుకున్నాడు.

మెస్సీయ ఈ లోకములో రక్షణను మరియు తీర్పును దశల వారీగా తెస్తాడని యోహాను ముందుగా గ్రహించలేదు. తరువాత, యూదా వేదాంతపండితులు మెస్సీయ చేయాలని ఆశించినవన్నీ యేసు ఇంకా నెరవేర్చనందున అతడు కలత చెందాడు. కాబట్టి యేసు నిజముగా మెస్సీయా కాదా అను నిర్ధారణ కొరకు యోహాను తన శిష్యులను పంపించాడు.

లూకా 7:20-23లో వారి ప్రశ్నను మరియు యేసు సమాధానమును లూకా ఎలా వివరించాడో చూడండి:

> ఆ మనుష్యులు ఆయనయొద్దకు వచ్చి, "రాబోవువాడవు నీవేనా? లేక మరియొకనికొరకు మేము కనిపెట్టవలెనా? అని అడుగుటకు బాప్తిస్మమిచ్చు యోహాను



వీడియోలు, అధ్యయనమార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

> మమ్మును నీయొద్దకు పంపెనని చెప్పిరి. అప్పుడాయన- మీరు వెళ్లి, కన్నవాటిని విన్న వాటిని యోహానుకు తెలుపుడి. గ్రుడ్డివారు చూపుపొందుచున్నారు, కుంటివారు నడుచుచున్నారు, కుష్ఠ రోగులు శుద్ధులగుచున్నారు, చెవిటి వారు వినుచున్నారు, చనిపోయినవారు లేపబడుచున్నారు, బీదలకు సువార్త ప్రకటింపబడుచున్నది. నా విషయమై అభ్యంతరపడని వాడు ధన్యుడనివారికి ఉత్తరమిచ్చెను (లూకా 7:20-23).

బాప్తిస్మమిచ్చు యోహానుకు ఇచ్చిన సమాధానములో, యెషయా గ్రంథములోని అనేక మెస్సీయ ప్రవచనాలను యేసు ఉల్లేఖించాడు. పాత నిబంధన యొక్క అనేక మెస్సీయ ప్రవచనాలన్నిటిని ఆయన నెరవేర్చనప్పటికీ నెరవేర్చే ప్రక్రియలో ఉన్నానని యోహానుకు ధృవీకరించుటకు ఆయన ఇలా సమాధానమిచ్చాడు. ఆయన మెస్సీయత్వ కార్యము ప్రత్యక్షపరచబడుతున్న విధానమును బట్టి చింతించవద్దని యేసు యోహానును హెచ్చరించాడు.

క్లుప్తంగా, యేసు యొక్క మెస్సీయత్వ పరిచర్య ఊహించిన దానికంటే భిన్నంగా ఉంది. యూదుల యొక్క మెస్సీయత్వ నిరీక్షణలు, శతాబ్దాల క్రితం దావీదు పాలించిన రాజ్యముకు మాదిరిగానే భూసంబంధమైన రాజకీయ రాజ్యము కొరకు ఎదురు చూశాయి. అయితే యేసు ఆయన భూలోక పరిచర్య కాలములో ఈ విధమైన రాజ్యాన్ని స్థాపించడానికి పూనుకోలేదు.

యూదుల మెస్సీయత్వ వేదాంతము మరియు బాప్తిస్మమిచ్చు యోహాను దృక్పథము యెడల మనము కలిగియున్న ఈ అవగాహనతో, మెస్సీయ మరియు దేవుని రాజ్యముపై ఆదిమ క్రైస్తవ సంఘము యొక్క వేదాంతమును చర్చించుటకు సిద్ధముగా ఉన్నాము.

## క్రైస్తవ వేదాంతము

క్రొత్త నిబంధన యొక్క మిగతా పుస్తకాల వలెనే, లూకా రచనల్లో, క్రైస్తవ మెస్సీయత్వ వేదాంతముకు మరియు క్రైస్తవ సువార్త లేదా సువార్తకు మధ్య లోతైన సంబంధం ఉంది. క్రొత్త నిబంధన సువార్త సందేశమును మనము ఈ విధముగా సంగ్రహించవచ్చు:

> సువార్త అనగా యేసు, మెస్సీయ వ్యక్తిత్వము మరియు కార్యము ద్వారా దేవుని రాజ్యము భువికి వచ్చింది, మరియు యేసును మెస్సీయగా అంగీకరించినవారికి దేవుడు రక్షణను అనుగ్రహిస్తుండగా రాజ్యము ముగింపుకు విస్తరించుచున్నది అని ప్రకటించుట.

సువార్త సందేశము రెండు ముఖ్యమైన విషయాలను ప్రకటిస్తున్నట్లుగా మీరు గమనించవచ్చు. ఒక ప్రక్క, క్రైస్తవ సువార్త యొక్క కర్మానుగుణ్యమును మనము చూస్తాము. యేసు వ్యక్తిత్వము మరియు కార్యము ద్వారా దేవుని రాజ్యము భూమికి వచ్చింది. మెస్సీయగా, యేసు భూమిపై దేవుని రాజ్యపు చివరి దశను ఆరంభించాడు మరియు ఒక దినమున ఆయన ఆరంభించిన దానిని ముగించడానికి వస్తాడని లూకా విశ్వసించాడు.

మరోప్రక్క, క్రొత్త నిబంధన సువార్త సందేశముకు కర్తానుగుణ్యమును కూడా మనము చూస్తాము. యేసును మెస్సీయగా అంగీకరించి, ఆయనను నమ్మినవారికి దేవుడు రక్షణను అనుగ్రహిస్తుండగా దేవుని రాజ్యము ముగింపుకు వస్తుందని ఇది ప్రకటిస్తుంది. ఈ లోకములో దేవుని పాలన సువార్త నమ్మినవారి హృదయాలను తాకుతూ, యేసు నెరవేర్చిన రక్షణను వారికి అందిస్తూ ముందుకు కొనసాగుతుంది.

అపొస్తలుల కార్యములలో, సువార్త యొక్క ఈ రెండు దృక్కోణాలను లూకా చర్చించాడు. కర్మానుగుణ్యము క్రీస్తులో దేవుని గొప్ప రక్షణ కార్యపు వాస్తవాలను ఉద్ఘాటిస్తుందని ఆయన ఉద్ఘాటించాడు. యేసు ప్రజల పాపముల నిమిత్తమై చనిపోయాడు, మృతులలో నుండి లేచాడు, తండ్రి కుడి పార్శ్వమందు ఆసీనుడైయ్యాడు మరియు మహిమతో తిరిగి వస్తాడను సంఘ ప్రకటనను ఆయన నమోదు చేశాడు.

ఉదాహరణకు, అపొస్తలుల కార్యములు 2:22-24లో లూకా నివేదించిన పెంతెకొస్తను దినమందు పేతురు ప్రసంగమును వినండి:

> దేవుడు నజరేయుడగు యేసుచేత అద్భుతములను మహత్కార్యములను సూచకక్రియలను మీ మధ్యను చేయించి, ఆయనను తనవలన మెప్పుపొందినవానిగా మీకు కనబరచెను... మీరు దుష్టులచేత సిలువ వేయించి చంపితిరి. దేవుడు మరణవేదనలు తొలగించి ఆయనను లేపెను (అపొస్తలుల కార్యములు 2:22-24).

పేతురు చేసిన సువార్త ప్రకటనలో మెస్సీయ యొక్క జీవము, మరణము మరియు పునరుత్థానమను కర్మానుగుణ్య వాస్తవాలు ఉన్నాయని గమనించండి.

అయితే సువార్త యొక్క కర్తానుగుణ్యమును కూడా లూకా ఉద్ఘాటించాడు. క్రీస్తును వ్యక్తిగతముగా హత్తుకొనుట ద్వారా జీవితాలను మార్చుకున్న వ్యక్తుల యొక్క ప్రాముఖ్యతను అనేక పర్యాయములు ఆయన ఉద్ఘాటించాడు.

ఉదాహరణకు, అపొస్తలుల కార్యములు 2:37-38లో పేతురు యొక్క పెంతెకొస్తు ప్రసంగమును గూర్చిన లూకా నివేదికలో కూడా ఈ మాటలు ఉన్నాయి.

> వారు ఈ మాట విని హృదయములో నొచ్చుకొని సహోదరులారా, మేమేమి చేతుమని... అడుగగా పేతురు- "మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు" (అపొస్తలుల కార్యములు 2:37-38).

క్రైస్తవ సువార్తను వినిన వారి హృదయాలను అది నొచ్చుతుంది. ఇది కేవలము వాస్తవాలను అంగీకరించుట మాత్రమే కాదుగాని, హృదయాన్ని మార్చే రీతిలో రక్షకుని హత్తుకోవడం.

మనము చెప్పిన రీతిగానే, రాజకీయ రాజ్యమును మెస్సీయ ఒకేసారి స్థాపిస్తాడు అని మొదటి - శతాబ్దపు యూదుల వేదాంతము విశ్వసించింది. అయితే మెస్సీయ రాజ్యము సంఘ విస్తరణ మరియు ప్రజల యొక్క వ్యక్తిగత మార్పు ద్వారా నిదానముగా పెరుగుతుందని యేసు మరియు ఆయన అపొస్తలులు బోధించారు.



వీడియోలు, అధ్యయనమార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

సువార్త ప్రకటన ద్వారా అవిశ్వాసులు మారుమనస్సు పొందుతారను విషయముపై లూకా దృష్టి పెట్టడానికి ఇదొక కారణం. మెస్సీయత్వ రాజ్యము లోకమంతటా వ్యాపించడానికి ఇదొక ద్వారము అని ఆయనకు తెలుసు.

పాత నిబంధన దృక్కోణము యొక్క విస్తృత ఆకృతులను మనస్సులో ఉంచుకొని, అపొస్తలుల కార్యములు యొక్క మూడవ కోణమును పరిశీలిద్దాము: లూకా సువార్తలో దాని యొక్క పునాది.

## లూకా సువార్త

మనము అపొస్తలుల కార్యములు చదువుతుండగా, లూకా థెయొఫిలాకు వ్రాసిన రెండు వాల్యూంలలో ఇదొకటి అని మనము ఎల్లప్పుడు జ్ఞాపకం ఉంచుకోవాలి. ఈ రెండు పుస్తకాలను ఎల్లప్పుడు కలిపి చదవాలని లూకా ఉద్దేశించాడు. సువార్త కథలోని మొదటి భాగముగా ఉంటే అపొస్తలుల కార్యములు రెండవ భాగముగా ఉంది. కాబట్టి, అపొస్తలుల కార్యములను సరిగా చదవాలంటే, సువార్తలో ఆరంభించిన కథను ఇది ఏ విధముగా కొనసాగిస్తుందో మనము తెలుసుకోవాలి.

అపొస్తలుల కార్యముల సందేశమును అర్థం చేసుకోడానికి లూకా సువార్త మనలను అనేక విధాలుగా సిద్ధపరుస్తుంది. కాని మన ఉద్దేశాల కొరకు రెండు వాల్యూంలలో ఉన్నటువంటి దేవుని రాజ్యము అను అంశమును మాత్రం పరిశీలిద్దాము. లూకా సువార్తలో, యేసు దేవుని రాజ్యపు నమూనాను మరియు లక్ష్యమును స్థాపించి, ఆరోహణము తరువాత ఆయన పనిని కొనసాగించాలని అపొస్తలులను సిద్ధపరచాడు. అపొస్తలుల కార్యములలో, పరిశుద్ధాత్మ సహాయముతో సువార్త ప్రకటించుట ద్వారా ఆయన రాజ్యమును కొనసాగించు బాధ్యతను అపొస్తలులకు అప్పగించి, ఆయన పరలోకమునకు ఆరోహణమయ్యాడు.

అపొస్తలుల కార్యములలో అపొస్తలుల యొక్క రాజ్య-నిర్మాణ పని కొరకు లూకా సువార్త సిద్ధపరచిన రెండు మార్గాలను మనము చూద్దాము. మొదటిగా, యేసు దేవుని రాజ్యమును తీసుకువచ్చాడు అను విషయమును పరిశీలన చేద్దాము. మరియు రెండవదిగా, యేసు ఆరోహణమైన తరువాత దేవుని రాజ్య విస్తరణను కొనసాగించిన అపొస్తలుల పాత్రను పరిశీలన చేద్దాము. యేసు దేవుని రాజ్యమును తీసుకువచ్చాడు అను విషయమును పరిశీలన చేయుటతో ఆరంభించుదాము.

### యేసు

లూకా తన సువార్తయంతటిలో, యేసు దేవుని రాజ్య ఆగమనమును ప్రకటించు ప్రవక్తయని మరియు సింహాసనమును అధిరోహించుట ద్వారా రాజ్యాధికారము తెచ్చు రాజు అని వర్ణించాడు. ఈ రెండు భావాలను యేసు అనేక వాక్యభాగాల్లో మాట్లాడాడు. అయితే ఉదాహరణ కొరకు, ఆయన తన బహిరంగ పరిచర్యలో వీటిని ప్రస్తావించిన రెండు సందర్భాలను మాత్రం చూద్దాము.

ఒక ప్రక్క, లూకా 4:43లో, బహిరంగ పరిచర్య ఆరంభములో యేసు ఈ మాటలు పలికాడు:

> **నేనితర పట్టణములలోను దేవుని రాజ్యసువార్తను ప్రకటింపవలెను; ఇందు నిమిత్తమే నేను పంపబడితిని (లూకా 4:43).**

మరో ప్రక్క, బహిరంగ పరిచర్య ముగింపులో, రాజుగా ప్రకటించబడుటకు యెరూషలేములో ప్రవేశించుటకు ముందు లూకా 19:12-27లో యేసు పది మీనాల ఉపమానము చెప్పాడు. ఈ ఉపమానములో, దేవుని రాజ్యము నెమ్మదిగా ఎలా వస్తుందో వివరించాడు. ఆ కాలములో అనేకమంది యూదులు రాజ్యము పూర్తిగా వెంటనే అగుపడుతుందని ఆశించారు. అయితే రాజ్యము నిదానముగా మరియు దశల వారీగా వస్తుందని యేసు బోధించాడు. యేసు రాజ్యమును ఆరంభించాడు, కాని సుదీర్ఘ కాలం పట్టాభిషేక రాజుగా ఉండుటకు వెళ్లాడు, మరియు ఆయన తిరిగి వచ్చునంత వరకు రాజ్యము ముగించబడదు.

లూకా 19:11-12లో పది మీనాల ఉపమానము ఎలా ఆరంభమౌతుందో వినండి:

> తాను యెరూషలేమునకు సమీపమున ఉండుటవలనను, దేవుని రాజ్యము వెంటనే అగుపడునని వారు తలంచుటవలనను, ఆయన మరియొక ఉపమానము చెప్పెను. ఏమనగా, "రాజ కుమారుడొక రాజ్యము సంపాదించుకొని మరల రావలెనని దూరదేశమునకు ప్రయాణమైయ్యాడు" (లూకా 19:11-12).

ఇక్కడ ఏమి జరిగిందో చూడండి. యేసు యెరూషలేముకు ప్రవేశించి రాజుగా ప్రకటింపబడనైయున్నాడు, కాని ఈ సమయములో తననుతాను భూసంబంధమైన రాజుగా స్థాపించుకొంటునట్లు ప్రజలు భావించకూడదని ఆశించాడు. బదులుగా, తన రాజ్యాధికారం పొందుటకు మరియు భవిష్యత్తులో భూలోక రాజ్యమును పాలించుటకు తిరిగిరావడానికి సుదీర్ఘ కాలము పాటు వెళ్లుచున్నట్లు భావించాలని ఆశించాడు.

మరియు ఖచ్చితముగా ఇదే జరిగింది. యెరూషలేములో, యేసు బంధింపబడి సిలువవేయబడ్డాడు. తదుపరి తిరిగిలేచి పరలోకముకు ఆరోహణమై, తండ్రి నుండి తన రాజ్యాధికారము పొందుకున్నాడు. మరియు తన రాజ్యమును ముగించడానికి తిరిగి రాబోవుతున్నాడు.

దేవుని రాజ్యమును తీసుకువచ్చేది యేసు అని లూకా సువార్త తెలియపరచిన ఈ విషయమును మనస్సులో ఉంచుకొని, సువార్తలో స్థాపించబడిన రెండవ విషయమును చూద్దాము: సువార్త ద్వారా దేవుని రాజ్యమును కొనసాగించుటలో అపొస్తలులు పోషించిన పాత్ర.

## అపొస్తలులు

యేసు సిలువవేయబడుటకు ముందు రాత్రి, ఆయన రాజ్య విస్తరణను కొనసాగించు పనిని అపొస్తలులకు అప్పగించాడు.

లూకా 22:29-30లో ఆయన వారితో మాట్లాడిన మాటలు వినండి:

> గనుక నాతండ్రి నాకు రాజ్యమును నియమించినట్టుగా నా రాజ్యములో నా బల్లయొద్ద అన్నపానములు పుచ్చుకొని, సింహాసనముల మీద కూర్చుండి ఇశ్రాయేలు పండ్రెండు గోత్రములవారికి మీరు తీర్పుతీర్చుటకై, నేనును మీకు రాజ్యమును నియమించుచున్నాను (లూకా 22:29-30).



వీడియోలు, అధ్యయనమార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

యేసు తన అపొస్తలులను తన రాజ్యములో నాయకులుగా మరియు తీర్పరులుగా నియమించాడు. వారి పనేమిటంటే, పరిశుద్ధాత్మ మీద ఆధారపడి ఆయన విడిచిపెట్టినదానిని కొనసాగించడం, రాజ్య సువార్త ప్రకటించడం మరియు రాజ్యమును ప్రపంచమంతటా విస్తరింపజేయడం.

కాబట్టి, దేవుని రాజ్యమును ఆరంభించుట యేసు యొక్క ప్రాథమిక పని అని మరియు ఆయన పరలోకముకు ఆరోహణమైన తరువాత ఆ పనిని కొనసాగించడానికి అపొస్తలులను నియమించాడని లూకా సువార్త తెలియజేయడం మనం చూస్తాము.

మరియు లూకా సువార్త ముగించబడిన చోట అపొస్తలుల కార్యములు ఆరంభించబడుతుంది. యేసు తిరిగి లేచిన తరువాత పరలోకముకు ఆరోహణమైయ్యే ముందు అపొస్తలులకు బోధిస్తూ సమయం గడిపాడను లూకా వివరణతో ఇది ఆరంభమౌతుంది.

అపొస్తలుల కార్యములు 1:3-8లో లూకా కథనము వినండి:

> నలువది దినములవరకు వారి కగపడుచు, దేవుని రాజ్య విషయములనుగూర్చి బోధించుచు… ఆయన వారిని కలిసికొని యీలాగు ఆజ్ఞాపించెను: “మీరు యెరూషలేమునుండి వెళ్లక, నావలన వినిన తండ్రియొక్క వాగ్దానముకొరకు కనిపెట్టుడి… కొద్ది దినములలోగా మీరు పరిశుద్ధాత్మలో బాప్తిస్మము పొందెదరనెను.”… ప్రభువా, యీ కాలమందు ఇశ్రాయేలునకు రాజ్యమును మరల అనుగ్రహించెదవా? అని ఆయనను అడుగగా ఆయన- “కాలములను సమయములను తండ్రి తన స్వాధీనమందుంచుకొని యున్నాడు; వాటిని తెలిసికొనుట మీ పనికాదు. అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరూషలేములోను, యూదయ సమరయ దేశముల యందంతటను భూదిగంతముల వరకును నాకు సాక్షులైయుందురని వారితో చెప్పెను (అపొస్తలుల కార్యములు 1:3-8).

రాజ్యము యొక్క త్వరిత ముగింపును ఆశించకూడదని యేసు తన అనుచరులను మరలా ప్రోత్సహించాడు. బదులుగా, సువార్తను భుదిగంతముల వరకు ప్రకటించుచు తన పనిని కొనసాగించవలసిన బాధ్యత అపొస్తలులదేనని ఆయన ధృవీకరించాడు.

అపొస్తలుల కార్యములలో అపొస్తలులు చేసిన పని కూడా ఇదే. దేవుని రాజ్యము యొక్క ప్రస్తుత రూపముగా సంఘమును నిర్మించారు. క్రొత్త ప్రజలకు మరియు ప్రదేశాలకు దేవుని రాజ్య సువార్తను అందించారు, మరియు రాజ్యమును యెరూషలేము, యూదయ, సమరయ, భుదిగంతముల వరకు విస్తరింపజేశారు.

28:30-31లో అపొస్తలుల కార్యములను లూకా ఏ విధముగా ముగించాడో వినండి:

> పౌలు రెండు సంవత్సరములు పూర్తిగా తన అద్దె యింట కాపురముండి, తనయొద్దకు వచ్చువారినందరిని సన్మానించి ధైర్యంగా మరియు ఎటువంటి ఆటంకం లేకుండా

> **ఆయన దేవుని రాజ్యాన్ని బోధించాడు మరియు ప్రభువైన యేసుక్రీస్తును గూర్చి బోధించాడు (అపొస్తలుల కార్యములు 28:30-31).**

పౌలు “సువార్త” ప్రకటించాడని చెప్పకుండా దేవుని రాజ్యమును గూర్చి ప్రకటించాడని లూకా చెప్పిన విధానము గమనించండి. అపొస్తలుల కార్యములు ఆరంభించబడిన విధంగానే ముగించబడింది, సువార్త ప్రకటన ద్వారా దేవుని రాజ్యమును భూమి మీద విస్తరింపజేసిన అపొస్తలుల పాత్రను ఇది ఉద్ఘాటిస్తుంది.

మనము అపొస్తలుల కార్యములను సమీపించునప్పుడు, లూకా తన పాత నిబంధన నేపథ్యముతో మరియు క్రీస్తులో దేవుని రాజ్యమును గూర్చిన మొదటి శతాబ్దపు నమ్మకాల నేపథ్యముతో వ్రాసిన విషయాలను మన మనస్సులో ఉంచుకోవాలి. మరియు క్రీస్తు పరిచర్య ద్వారా దేవుని రాజ్యము ఏ విధముగా ఆరంభించబడిందో మరియు పరిశుద్ధాత్మ మీద ఆధారపడి అపొస్తలులు మరియు ఆదిమ సంఘము దానిని ఏ విధముగా కొనసాగించారో నివేదిస్తూ అపొస్తలుల కార్యములు లూకా సువార్తను అనుసరిస్తుంది.

## ముగింపు

ఈ పాఠంలో, అపొస్తలుల కార్యములు యొక్క గ్రంథకర్తృత్వమును, దాని యొక్క చారిత్రక సందర్భమును, మరియు దాని యొక్క వేదాంత సందర్భమును మనము పరిశీలించాము. కాబట్టి అపొస్తలుల కార్యములు చదువుచుండగా ఈ వివరాలను మనస్సులో ఉంచుకొంటే దాని యొక్క వాస్తవిక అర్థమును తెలుసుకొని మన జీవితాల్లో సరిగా అనువర్తించుకోడానికి ఇవి సహాయపడతాయి.

ఈ పాఠ్యక్రమములో మనము కొనసాగుచుండగా, అపొస్తలుల కార్యముల యొక్క నేపథ్యము ఈ అద్భుతమైన పుస్తకమును చదవడానికి అనేక కిటికీలను ఎలా తెరుస్తుందో చూద్దాము. లూకా వ్రాసిన ఆదిమ సంఘము యొక్క రికార్డు థెయొఫిలాను మరియు ఆదిమ సంఘమును క్రీస్తులో నమ్మకమైన పరిచర్యలోకి ఎలా నడిపించిందో మనము పరిశీలిద్దాము. మరియు సంఘము దేవుని రాజ్య సువార్తను ప్రపంచానికి చాటి చెప్పుచుండగా అపొస్తలుల కార్యములు నేడు ఒక ముఖ్యమైన మార్గదర్శకత్వమును ఎలా అందిస్తుందో కూడా చూద్దాము.